

# మూతపడిన రెండు బార్లకు కేటాయింపులు ఖరారు

లాటరీ పద్ధతిన ఎంపిక : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

9వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 30, ఏప్రిల్ 2025 16 పేజీలు

- ఎవరినడిగి కార్యక్రమాలు ఖరారు చేస్తున్నారు
- మీ ఇష్టంవచ్చినట్లు చేస్తానంటే ఇక్కడ చెల్లుబాటు కాదు
- ఆర్అండ్‌బి అధికారుల నియంతృత్వాన్ని సహించను
- మంత్రి తుమ్మల సమక్షంలో ఎంఎల్ఏ జారె విశ్వరూపం
- ఆయన తిరుగుబాటు ఇది రెండో సారి
- సొంత ఇలాకాలో మంత్రికి తొలి ప్రతిఘటన
- టూర్ ప్రోగ్రాంలోనూ గందరగోళం
- హైలెవెల్ బ్రిడ్జిలకు అసలు అనుమతే లేదు
- అయినా హెచ్ఎల్‌బి ఓపెనింగ్ అంటూ తెగింపు
- ముఖ్యమంత్రి చెంతకు పంచాయతి
- కాంగ్రెస్ కొంపముంచిన పూసుగూడెం రహదారి





గతంలో వార్తలో ప్రచురితమైన కథనం..

## నా నియోజకవర్గంలో..
# మీ పెత్తనాలేంటీ?



16 లో..

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

పూసుగూడెం రహదారి అధికార కాంగ్రెస్ కొంప ముంచింది. స్థానిక శాసనసభ్యులు జారె. ఆదినారాయణకు కనీస విలువ ఇవ్వకుండా సాగిన ఈ అడవిదారి అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమం.., సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని నిలువునా నిలదీసే పరిస్థితి తెచ్చిపెట్టింది. ఇన్నేళ్ళ తన రాజకీయ ప్రాభవంలో ఏనాడూ బహూశా ఆయన ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొని ఉండరు. "ఈ పనులు నేనే శాంక్షన్ చేయించా.,కనీసం నాకు చెప్పకుండా నా అనుమతి లేకుండా నా నియోజకవర్గంలో ఓపెనింగ్‌లు చేయడానికి మీరెవరు ? మీ కంటికి నేనెలా కనిపిస్తున్నా ? పిచ్చోణ్ణి అనుకుంటున్నారా ? అసలు మీ ఉద్దేశ్యమేంటి ?



16 లో..

## అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా..
# ప్రజా ప్రభుత్వ పాలన

- జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ పనులకు ఆయన శంకుస్థాపనలు చేసారు. నాచేపల్లి గ్రామంలో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు ప్లాన్ నిధులు 40 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుండి కిష్టారం హై లెవెల్ బ్రిడ్జి వరకు 35 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూ, పేదవాడి కష్టాలు



- గ్యాస్ లీకై మంటలు
- ఇద్దరు మృతి, మరో నలుగురికి గాయాలు
- సరదాగా గడపటం కోసం వచ్చి గాయాల పాలు

## మిట్టపల్లిలో..
# విషాదం

**తల్లాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించిన సంఘటనలో ఇద్దరు మృతిచెందగా మరో నలుగురు కొన ఊపిరితో చికిత్స పొందుతున్న సంఘటనతో మిట్టపల్లిలో విషాదం నెలకొంది. రాత్రి 7.30లకు సంఘటన జరిగిన గ్రామంలో మంగళవారం ఉదయం వరకు తెలియకపోవడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా 108 వస్తేనే గుమ్మిగూడే పరిస్థితి ఉండగా నలుగురు పిల్లలు, ముగ్గురు పెద్దలకు తీవ్ర గాయాలైతే వారి ఆర్తనాదాలు గ్రామంలోని చుట్టుపక్కల ఇళ్ళకు కూడా తెలియకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

16వ పేజీలో...

# వాగులను తోడేస్తున్న ఇసుక తోడేళ్లు..!

**-మహముత్తారంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా..**

**-బరితెగించేస్తున్న ఇసుక అక్రమ రవాణాదారులు..**

**-వాల్టా చట్టానికి తిలోదకలిస్తున్న మిన్నకుండి పోయిన వైనం**

**-పెదవి విరుపు మాటలతో అధికారుల అండదండలు..!**

**-స్మగ్లర్లకు స్వర్గ ద్వారమైన జిల్లెళ్ల వాగు..**

**-జిల్లా కలెక్టర్ సారు చొరవతో నియంత్రించాలని వేడుకోలు..**



మహముత్తారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని వాగులల్లో అధికారుల అండదండలతో ఇసుక అక్రమ రవాణాదారులు బరితెగించేస్తున్నారనే దానికి నిదర్శనం మహముత్తారం మండలంలోని జిల్లెళ్ల వాగు. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు..మహముత్తారం మండలంలోని పోలారం-ఊట్లపల్లి గ్రామాల మధ్య గల జిల్లెల్ల వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా గత కొద్ది కాలంగా లక్షల విలువ చేసే ఇసుక సహజ వనరును తోడేసుకుంటు సోమ్ము చేసుకుంటున్నా కానీ అధికారులు మాత్రం నిశ్శబ్దం పాటిస్తున్నారు. వారికి సమాచారం ఉన్నా కానీ ఇసుక రవాణాను మాత్రం నియంత్రించడంలో విఫలమౌతున్నారనే అనేక ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు ఇసుక అక్రమార్కులు మాముళ్ల కురిపిస్తు తమ దందాను మాత్రం ఆగనీయకుండా యధేచ్ఛగా కొనసాగించడం గమనార్హం. ఇంత అండదండలు లేకుంటే మండలకేంద్రంలో యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా ఎలా సాగుతుందని జనం చర్చించుకోవడం గమనార్హం. ఏది ఏమైనా కానీ సంబంధిత అధికార యంత్రాంగం ఇసుక అక్రమ రవాణాదారుల మాముళ్లకు కక్కుర్తిపడే ఇంతా జరుగుతున్నా వారికి సైరన్ సిగ్నల్‌గా మారిపోతుందనే చెప్పుకోవచ్చు. రాత్రి వేళల్లో ట్రాక్టర్ల మోతతో ఘారనా పడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి అయితే చాలు మైనర్లు, మేజర్లు, లైసెన్సులు లేని వారు సైతం ఇసుక రవాణాలో అతి వేగంతో రవాణా చేస్తూ జనాల ప్రాణాలతో చలాగాటం ఆడుతున్నారని అంటున్నారు. ఇంతా జరుగుతున్న కానీ సబంధిత తహశీల్దార్, వారి కార్యాలయ సిబ్బంది మాత్రం పెదవి విరుపున ఉండడం వెనుకాల ఆంతర్యాం ఏంటోనని జనం జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న కానీ స్మగ్లర్లకే ఒకింత వంత పాడుతూ వారికే సైరన్‌ను ఇండైరెక్ట్‌గా మోగిస్తు వారు సోమ్మును కూడబెట్టుకుంటున్నారని, ఇలాంటి వారు ప్రజలకు ఎలాంటి సేవలు చేస్తారని పలువురు చర్చించుకోవడం కొసమెరుపు. ఏదిఏమైనా కానీ నిబంధనలకు విరుద్ధంగా వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ భూగర్భ జలాలను అడుగంటిపోయే విధంగా ఇసుకను అక్రమంగా తరలించుకుంటూ సోమ్ము చేసుకుంటున్నా వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ సార్‌ను మహముత్తారం మండల ప్రజలు వేడుకుంటున్నారు. అదేవిధంగా ఈస్మగ్లర్లకు అండదండలుగా నిలుస్తున్న వారేవరో కలెక్టర్ సారు ప్రత్యేక విచారణ చేపట్టి కఠిన చర్యలు



చేపడితే కానీ మండలంలోని సహజవనరు అయిన ఇసుక అక్రమ రవాణా సాగకుండా అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని మండల ప్రజలు కోరుతున్నారు.

## రైతుల కోసమే భూభారతి చట్టం

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

దంతాలపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త



రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, ధరణి పోర్టల్ లో నెలకొన్న భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం అమలులోకి తెచ్చిందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ఫంక్షన్ వేదికలో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు తొర్రూరు ఆర్డీవో గణేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సదస్సు ముఖ్య అతిథిగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు. కార్యక్రమాన్ని తెలంగాణ గీతం ఆలపించి, పీపీటీ చదివి, చట్టంలోని అంశాలను రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న భూభారతి చట్టం చారిత్రాత్మకమన్నారు. సులభరీతిలో, అత్యంత పారదర్శకంగా ఈ నూతన చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందని వెల్లడించారు. భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ధరణి వలన భూ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారానికి నోచుకోలేదని, కోర్టు ను ఆశ్రయించలేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టం 2025 ద్వారా భూ సమస్యల పరిష్కారానికి వివిధ సెక్షన్లను రూపొందించి, తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో మూడంచెల పరిష్కార మార్గాలను రూపొందించినట్లు తెలిపారు. దీనితో పాటుగా ఉచిత న్యాయ సేవలను సైతం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, సర్వేయర్లను నియమించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

## విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. టేకుమట్ల పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ మంగళవారం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ పింగళి అమరేందర్ రెడ్డిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే పూలమాలవేసి, శాలువాతో సత్కరించి, గృహపకరణాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు, సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్‌లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్, అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో పార్టీకి తీరని నష్టం

**-ఎల్కతుర్తి సభకు జనాలను తరలించడంలో ఫెయిల్**

**-బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులెక్కడా**

**-మానుకోటలో చర్చనీయాంశంగా మారిన అంతర్గాత విభేదాలు**



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో నియోజకవర్గంలో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సొంతపార్టీ నాయకులే బహిరంగంగా విమర్శిస్తున్నారు. గత ఆదివారం ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు మహబూబాబాద్ నుండి ప్రజలను తీసుకెళ్లడంలో తీవ్రంగా విఫలం కావడంతో నియోజకవర్గంలో పార్టీ మనుగడ లేకుండా పోతుందనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధినాయకత్వం నాయకులందరిని కలుపుకొని పోవాలని సూచిస్తుంటే మానుకోటలో మాత్రం మాజీ ఎమ్మెల్యే తీరు అందుకు భిన్నంగా ఉందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మంగళవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో కనీసం మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ వైస్‌చైర్మన్‌లు కూడా లేకపోవడమే కాకుండా మాజీ వార్డు కౌన్సిలర్లు కూడా లేకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. పార్టీ కోసం ఆహర్నిశలు కృషిచేస్తే మాకు కనీసం సమాచారం లేకుండా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని మాజీ వార్డు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలకు కనీస సమాచారం ఇవ్వకుండా స్థానిక లీడర్లు మాత్రమే వెళ్లారని కార్యకర్తలను పట్టించుకోలేదని గ్రామాల్లోని బిఆర్ఎస్ కార్యకర్తలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. నాయకులల్లో సమన్వయం లోపించిందనడానికి మాజీ ఎమ్మెల్యే నిర్వహించిన విలేఖరుల సమావేశమే నిదర్శనం. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీలో అసలు ఏం జరుగుతుందోనని ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ కనుమరుగయ్యే దుస్థితి ఏర్పడుతుందని పార్టీ సీనియర్ నాయకులు, మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే తీరు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో అధినాయకత్వానికి పిర్యాదు చేయక తప్పదని మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# నిరుపేదలకు అండగా ఉంటాం

**పర్శ సాయి కుటుంబాన్ని తప్పకుండ ఆదుకుంటాం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

జనగామ లోని కుర్మ వాడ కి చెందిన పర్శ సాయి మల్లయ్య, లక్ష్మి ్మ అనే దంపతులు తమ చిన్న కుమారుడు సాయి మానసిక, శారీరక వైకల్యం తో బాధ పడుతున్నాడని... తమ ఆర్ధిక పరిస్థితి బాగా లేనందున ఆ కుమారున్ని పోషించ లేకపోతున్నామని...తమను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకుంటు..నిన్నటి గ్రీవెన్స్ లో అర్జీ పెట్టుకున్నాడు అయితే భూ భారతి చట్టం మీద నిన్న దేవరోప్పుల మండలం జరిగిన అవగాహన సదస్సు కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరు కాగా.. నిన్నటి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ లు నిర్వహించారు.ఈ నేపథ్యంలో సి ఎం ఓ కార్యాలయం ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులను పర్శ సాయి నివాసం కి వెళ్లి వారి పరిస్థితి ని ప్రత్యక్షంగా తెలుసుకొని... నివేదిక సమర్పించాలిసిందిగా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం జనగామ ఆర్డీఓ గోపీరామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పర్శ సాయి ఇంటికి వెళ్లి వారి పరిస్థితి ని గమనించి ప్రస్తుతం వారు ఉంటున్న నివాసం, ఆర్ధిక పరిస్థితి గురించి కలెక్టర్ కి వివరించారు.వారికి ఉన్న స్థలం లో ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వానికి నివేదిక తయారు చేసి పంపించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వారికి ఉపాధి కల్పించుటకు అలాగే వారి కుమారుడు సాయి కి మెరుగైన వైద్య సౌకర్యం కోసం నిమ్స్ కి పంపించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పట్టపగలు జోరుగా...

## - గట్టుమల్లలో అనధికారికంగా మట్టితోలకాలు

## - లక్ష్మీదేవిపల్లి మండలంలో జోరుగా దందా

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 29 – ప్రభాతవార్త:**

మట్టి మాఫియాకు అడ్డు అదుపు లేకుండా జోరుగా సాగుతోంది. లక్ష్మీదేవిపల్లి మండలంలోని గట్టుమల్ల గ్రామంలో రైతు వేదిక సమీపంలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. ప్రొక్లైన్ సాయంతో పదుల ట్రాక్టర్లు పెట్టి మట్టిని అమ్ముకుంటున్నారు. అయితే పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమార్కులు యధేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. మట్టి మాఫియాతో పాటు ఇసుక మాఫియాకు కూడా అడ్డు అదుపు లేకుండాసాగుతోంది. అధికారుల నుంచి అనుమతులు తీసుకొని ఒక ట్రాక్టర్ పేరు చెప్పి పది ఇరవై ట్రాక్టర్లు మట్టిని తోలుకొని సొమ్ము చేసుకుంటున్నారు. అయితే మట్టి మాఫియా పేరుతో పంట పొలాలు, చెరువులను గుల్ల చేస్తున్నా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని, రాత్రి సమయంలో లారీలు, ట్రాక్టర్ల శబ్దాలకు తమకు సరిగా నిద్ర కూడా పట్టడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తునరార్నరు. అధికారులకు తెలిసినా కానీ ఎవరూ కూడా పట్టించుకోవడం లేదని, అందువల్లనే అక్రమార్కులు యధేచ్ఛగా మట్టి తోలకాలు చేస్తున్నారని, దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, అనధికారికంగా మట్టి తోలకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మూతబడిన 2 బార్ల కు కేటాయింపులు ఖరారు

## - లాటరీ పద్ధతిన ఎంపిక

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**

లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన 2 బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు. బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లాటరీ ద్వారా సీరియల్ నెంబర్ 13 కు సంబంధించి జుట్టుకొండ లక్ష్మీ నారాయణ, సీరియల్ నెంబర్ 135 కు సంబంధించి గుండవరం రాజేశ్వర రావు లను లైసెన్స్ దారులుగా ఎంపిక చేసినట్లు, వీరు




ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం...

## - టియుడబ్ల్యుజె (ఐజెయు) నేతలతో మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణకు తెలిపారు .



రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జర్నలిస్టులు ఎదుర్కోంటున్న ప్రధాన సమస్యలపై టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం హెలిప్యాడ్ వద్ద మంత్రి పొంగులేటికి వినతిపత్రాన్ని అందజేశారు. అక్రడేషన్ల గడువు పూర్తి అయ్యి పది నెలలు పూర్తి అయినప్పటికి ఇంకా కొత్త అక్రిడేషన్ల కార్డులను మంజూరు చేయకపోవడంపై రామ్ నారాయణ యూనియన్ జిల్లా నాయకులతో కలిసి మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి స్పందిస్తూ కొత్తగా అక్రిడేషన్ల జారీపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు ఒక కమిటిని ఏర్పాటు చేయగా ఆ కమిటి నివేధిక ను కూడా అందజేసిందని, ఆ నివేదికను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ నివేధక పై ఇంకా ఏమైనా ఉంటే అందరితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు, ఇళ్ళ స్థలాలు ఇతరాత్ర సమస్యలపై త్వరలో జర్నలిస్టు సంఘాలతో కూడా సమావేశం అవుతామన్నారు. రాంనారాయణ పలు సమస్యలను మంత్రి ద్రష్టికి తీసుకేళ్ళారు. గత 60 సంవత్సరాలలో జర్నలిస్టుల వృత్తి నిర్వహణకు సంబంధించి అనేక కమిటీలను, సంక్షేమ కార్యక్రమాలను సాధించుకుందని అయితే గత పదేళ్ల కాలంలో అవి సరిగ్గా అమలు కాకుండా పోయాయని వీటన్నిటినీ సరిదిద్ది జర్నలిస్టులు, మీడియా సంస్థలు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించవలసిందిగా కోరారు . తెలంగాణ స్టేట్ లెవెల్ మీడియా అక్రెడిటేషన్ కమిటీ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ. వేజ్ బోర్డు సిఫార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ లను అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న మాదిరిగా ..జర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఖమ్మం నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వం స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీకి 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ అనాటి మంత్రి వర్గం తీర్మాణం చేసి జీవోలను కూడా వెలువరించాయి. కావున స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే సొసైటికి అప్పగించే విధంగా తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయగా , దానికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గుర్తింపు పొందిన యూనియన్ లతో సమావేశం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దీన్, సీనియర్ జర్నలిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, జనార్ధనాచారి, పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, మేడి రమేశ్, కళ్యాణ్, గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు

**గుండాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కొడవటంచ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గుండాల ఎస్సై సైదా రాహుఫ్ మంగళవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 19వ తారీఖు నుండి కొడవటంచ గ్రామానికి చెందిన కొటెమ్ బుచ్చి రాములు కుమారుడు కొటెమ్ రాజు కనబడుట లేదని ఈనెల 28న స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్మికుని మృతి

**కల్లూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**



కల్లూరు మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్యకార్మికుడిగా పని చేస్తున్న గుండ్ర వీరస్వామి (54) మంగళవారం ఉదయం తిరువూరు నుంచి తన ద్విచక్ర వాహనంపై కల్లూరు వైపు వస్తుండగా ముగ్గ వెంకటాపురం వద్ద కోతులు అడ్డు రావడంతో ప్రమాదవశాత్తు పడిపోవడంతో బలమైన గాయాలు తగలడం వల్ల ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు. అతనికి భార్య జమలమ్మ, పిల్లలు ఉన్నారు. కల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు. పలువురు ప్రముఖులు ఆయన భౌతిక దేహమును సందర్శించి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపి నివాళులర్పించారు.

# ఆళ్లపాడులో మరో రైతుకు ఘోరం

**బోనకల్, ప్రభాతవార్త :**



ఆళ్లపాడు గ్రామానికి చెందినఅల్లిక లక్ష్మీనారాయణ అనే రైతుకు చెందిన 30 క్వింటాళ్ల మొక్కజొన్నలు 50 మోటారు పైపులు అగ్నికి ఆహుతి అయ్యాయి ఇటీవల మల్లాది అచ్చయ్యకు చెందిన మొక్కజొన్న పంటకు నిప్పు అంటుకొని 80 బస్తాల మొక్కజొన్నలు కాలిపోయిన సంఘటన పై గ్రామస్తులను అలర్ట్ చేసినప్పటికీ ఒక దుర్మార్గుడు నిప్పు పెట్టడంతో లక్ష్మీనారాయణకు లక్ష రూపాయలు పైగా నష్టం వాటిల్లింది ఒక్కసారిగా మంటలు అంటుకోవటంతో తన కళ్ళముందే ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట కా లి బూడిదైతుంటే చూసి తట్టుకోలేక బోరున విలపిస్తూ విలవిల్లాడిపోయాడు మంటలు ఇంకా కాలుతోనే ఉన్నాయి పక్కనే పారా శ్రీనివాసరావుకు చెందిన ఆరు ఎకరాల శుభాలు తోట ఉంది దాన్ని కూడా నిప్పు అంటుందేమో ఆందోళన కలుగుతుంది.

# విధుల పట్ల నిర్లక్ష్యం కారణంగా ఎంపీడీవో సరెండర్

**గుండాల,ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇందిరమ్మ గృహాల యాప్ నిర్వహణతో పాటు రాజీవ్ యువ వికాసంలో నిర్లక్ష్యంతో పాటు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కానందున గుండాల ఎంపీడీవో ఎస్ వి సత్యనారాయణ ను జిల్లా పరిషత్ కు సరెండర్ చేశారు. ఆయన స్థానంలో టేకులపల్లి సూపర్డెంట్ శ్రీనివాసరావుని అదనపు బాధ్యతలతో గుండాల ఎంపీడీవో గా నియమించారు.

## మేడే ను ఉత్సవంగా నిర్వహించాలి.....!

### -సిఐటియు కన్వీనర్ బండారు శరత్ బాబు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : కార్మికుల పండుగైన మేడే ను ఒక ఉత్సవంలా అన్ని కార్మిక వాడల్లో ఘనంగా నిర్వహించాలని ఈ వేడుకలలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంక్షిస్తూ మేడే కరపత్రాలను పట్టణంలోని కార్మిక కూడలి లా వద్ద పంపిణీ చేశారు ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టాక కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కోడ్ల పేరుతో కార్మిక హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మేడేను ఒక వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు. వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న హక్కులకు సూచికగా ప్రపంచ కార్మికుల ఐక్యతను తెలియజేస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నియమిస్తూ మేడే ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని కార్మిక అడ్డాల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కార్మిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనలో అన్ని రంగాల కార్మికులు ఎర్ర చొక్కాలు ధరించి ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కోర్ కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అప్పారి రాము అజయ్ కుమార్ గుమ్మడి నాగరాజు జాకీర్ గజ్జల సూర్యరాజు తదితరులు పాల్గొని కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.

## భద్రాచలంలోని సమస్యలను పరిష్కరించాలి.....!

### -సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలంసిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో సిపిఐ ఎం పార్టీ శ్రేణులు నిర్వహించిన స్థానిక సమస్యల సర్వే లో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు నత్తనడకన సాగుతుండడంతో రానున్న వర్షాకాలం వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరకట్ట పునర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కారణంగా నివాస ప్రాంతాలలో మురుగునీరు చేరి దోమలు శరవిహారం చేస్తున్నాయని వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరారు. భద్రాచలం కేంద్రంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికి భద్రాచలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు అధికారులు బయటికి చెప్పడం లేదని ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్టుల పేర్లతో గందరగోళాలను సృష్టిస్తున్నారని కలెక్టర్ జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అతి సమీపంలో చెత్త ఏయటంతో పాటు సాయంత్రం పూట దాన్ని తగలబెట్టడంతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకటి రెండు మూడు వార్డు ప్రజలు ఆ చెత్తతో వచ్చే దుర్గంధం తో రోగాల పాలవుతున్నారని వెంటనే డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించాలని కోరారు. సిపిఐ ఎం బృందం ఇచ్చిన వినతి పత్రం పై స్పందించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరగా భద్రాచలం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ రోడ్డు కళాశాల గ్రౌండ్ ఎదురుగా ఐటిడిఏ కార్యాలయం దగ్గరలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చుతున్న కారణంగా ఐటిడిఏ రోడ్డు, సుందరయ్యనగర్, శ్రీరామ్‌నగర్, రాజీవ్‌నగర్, ఆదర్శ నగర్ కాలనీలో బుధవారం విద్యుత్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఉగ్రవాదుల దాటిలో మృతిచెందిన వారికి నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లిలో మంగళవారం సాయంత్రం ఈ నెల 22వతేదిన కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామంలోని యువకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదం నశించాలి, ప్రపంచ శాంతి వోర్ధిల్లాలి, మతఉన్మాదులారా ఖబర్దార్, ఉగ్రవాదులను ఉరితీయాలి, జోహార్, ఉగ్రవాదుల దుశ్చర్యకు బలి అయిన భారతీయులకు జోహార్‌లు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దామెర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ప్రభుత్వాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు కఠినమైన నిర్ణయాలు తీసుకొని ఉగ్రవాదాన్ని అంతమోదించాలని, ఈ లౌకిక భారత దేశంలో మతం పేరుతోటి కులం పెరుతోటి ఉన్మధుల్లా మారి మానవత్వాన్ని కోల్పోయి సామాన్య ప్రజలను కాల్చుకుతింటున్న కులమత ఉగ్రవాద సంస్థలను ఉక్కు పాదం తోటి అనగతొక్కి అంతమొందించాలని, శాంతి యుత భారత దేశాన్ని భావితరాలకు అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేగుబల్లి గ్రామ యువకులు దామెర్ల ప్రశాంత్, పడిదల గణేష్, వొళ్లిపోగు శ్రీకాంత్, వొలిపోగు రాఘవేంద్ర, దామెర్ల సురేష్, వొళ్లిపోగు పున్నారవు, చింత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే వేడుకలు ఘనంగా నిర్వహించండి




సారపాక, ప్రభాతవార్త : మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను వాడ వాడనా ఎర్రజెండా ఎగిరేలా ఘనంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో రాయల వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... బూర్గంపాడు మండలంలో ప్రతి గ్రామంలో పంచాయతీ కార్మికులు ఆశా వర్కర్లు అంగన్వాడి మధ్యాహ్నం భోజనం కార్మికులు ఆటో కార్మికులు హమాలీ కార్మికులు ప్లాంటేషన్ కార్మికులు ఐటిసి పిఎస్‌పిడి ఎంప్లాయిస్ యూనియన్ కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున మే 1న మేడే కార్యక్రమాన్ని కార్మికులందరూ సారపాకలో ర్యాలీ ఉంటుందని, గ్రామాలలో జండా ఆవిష్కరణ కార్యక్రమం పూర్తిచేసుకుని ఉదయం 10 గంటలకి సారపాక సెంటర్ కు రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భయ్యా రాము, ఎస్కె అబిదా, కనకం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాంలో ఉగ్రవాద దాడులను ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన




బూర్గంపహాడ్, ఏప్రిల్ 30, ప్రభాత వార్త : జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం కొవ్వొత్తులతో ర్యాలీగా రైతు వేదిక వద్ద నుండి బూర్గంపహాడ్ మండల కేంద్రం చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ దారుణ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు . నాయకులు కార్యకర్తలు కలసి కొవ్వొత్తు లతో నిరసన తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయు ఇంటేక్‌వెల్ పూడిక తీత పనులు ప్రారంభించిన దృష్ట్యా మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని కొత్తగూడెం మిషన్‌భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నళిని మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మే 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు పూడిక తీత పనులు పగటిపూట జరుగుతాయని, కావున రోజు సాయంత్రం నుంచి మరోసటి రోజు ఉదయం వరకు త్రాగునీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.




## కవి ప్రసాద్ ను అభినందించిన జిల్లా ఎస్పీ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : 7వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ ప్రసాద్‌ను మంగళవారం ఎస్‌పి ఆఫీస్ వద్ద జిల్లా ఎస్. పి. రోహిత్ రాజ్ అభినందనందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్. పి మాట్లాడుతూ ఇటువంటివి ఇంకా సాధించి పోలీస్ డిపార్ట్మెంట్ కు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రసాద్ విజయానికి సహకారం అందించిన కుటుంబసభ్యులకు, పోలీస్ ఉన్నత అధికారులకు, కోచ్ లు గిరి ప్రసాద్, జిమ్ రాంరెడ్డిలను సైతం అభినందించారు.

## ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నా విజయవంతం పట్ల ఆల్‌పెన్షనర్స్ హర్షం




భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ముందు ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నా విజయవంతం పట్ల భద్రాచలం డివిజన్ ఆల్‌పెన్షనర్స్ హర్షం వ్యక్తం చేశారు. పెన్షనర్లకు ఇవ్వవలసిన ఐదు డిఏలను వెంటనే ఇప్పించాలని, పిఆర్సి తెప్పించి పిఆర్సి ఇవ్వాలని ప్రతి జిల్లాకు రెండు వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, హెల్త్ కార్డులపై ఫ్రీ వైద్యం అందించాలని, మెడికల్ అలవెన్స్ రూ.600లు కాకుండా రూ.3వేలు ఇవ్వాలని, తదితర కోర్కెల సాధనకు జరిగిన ధర్నాకు భద్రాచలం డివిజన్ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన ధర్నాకు హాజరు అయ్యారు. ఈ ధర్నాలో దాదాపు భద్రాచలం ప్రాంతం నుండి 30 మంది పైగా హాజరయ్యారు. ధర్నాను జయప్రదం చేసిన మాదిరెడ్డి రామ్మోహనరావు, ఎస్.ఐలయ్య, సీత్య నాయక్, బి.రాజు, విష్ణు మొలకల బద్రీనాథ్, డి.తిరుమలరావు, డి. కృష్ణమూర్తి, వేణుగోపాల్ , కే.ప్రసాదరాజు, అంజయ్య ,మంగపతి, సోమిరెడ్డి తదితరులు పాల్గొని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రి ఇక్కడే ...

### -ఎక్కడికి తరలిపోదు అవాస్తవాలను నమ్మొద్దు

### -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ

బూర్గంపహాడ్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: బూర్గంపహాడ్ లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఇక్కడి నుంచి తరలిపోవడం లేదని ఇక్కడే ఉంటుందని అవాస్తవాలను ఎవరు నమ్మవద్దని పినపాక ఎమ్మెల్యే పాయం వెంక టేశ్వర్లు అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ భూభారతి చట్ట అవగాహన కార్యక్రమంలో పా ల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ బూర్గంపహాడ్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఎక్కడికి తరలిపోవడం లేదని ఇక్క డే ఉంటుందని అవాస్తవాలను ఎవరు న మ్మవద్దని ఆయన అన్నారు. అదేవిధంగా అక్క డే ఉన్న జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్ కు ఈ విషయాన్ని ఎమ్మెల్యే పాయం వివరించారు. ఆసుపత్రికి నిధులు ఉన్నాయని ఆ నిధులతో ఆసుపత్రిని అభివృద్ధి చేసుకుందామని ఇంజ నీర్లు వచ్చినప్పుడు స్థానికులు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ తెలంగాణ రాష్టం తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్టం లోని అనేక పేద ప్రజల వైద్యానికి అందుబాటు లో ఉన్న ఈ ఆసుపత్రిని అన్ని రకాలుగా అభి వృద్ధి చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఎవరో చెప్పి న మాటలు నమ్మొద్దు అని తాను ఎమ్మెల్యేగా చెబుతున్నాను ఇక్కడే ఆసుపత్రి ఉంటుంది. ఇక్కడే నూతన భవనాలను నిర్మించుకుందామ ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ టౌన్ అధ్యక్షులు మందా నాగ రాజు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భజన సతీ ష్, కైపు శ్రీనివాసరెడ్డి, భజన ప్రసాద్ కేసుపాక మహేష్, చిప్పా రాజు, దాసర సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీఎస్ పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:**

ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి గారు వీరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఆంధ్రాఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి నగదు రివార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా,విక్రయించినా,కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బంది రవి,విజయ్,రామకృష్ణ,భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి...



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:**

మే 15 నుండి 18వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతితో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్‌మీరా పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం శేషగిరి భవన్ లో గోడపత్రికను ఆవిష్కరించరు అనంతరం ఆయన మాట్లాడుతూ... భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని ,ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ,2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం యువత పనిచేయాలని మే 15 చలో తిరుపతి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం, ఏఐవైఎఫ్ నాయకులు ఎస్.కె రసూల్, చంద్రగిరి ప్రసాద్ రావు, షేక్ ఖాసీం,కోడూరు నాగేష్, భూక్య గణేష్, తమ్మిశెట్టి వంశీ, నల్లబాల విజయ్ రాజ్, ఎస్కే జమీర్ భాష, ఎస్.కె సమీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ మేజిస్ట్రేట్ ను సన్మానించిన సీనియర్ న్యాయవాదులు

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో ఇటీవల స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా భాద్యతలు తీసుకున్న మెండు రాజమల్లును మంగళవారం సీనియర్ న్యాయవాదులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ స్టాండింగ్ కౌన్సిల్స్ జి. వి. కే. మనోహర్ రావు, వెల్లంకి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్ రావి విజయకుమార్, ఛీఫ్ లీగలేడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊటికూరు పురుషోత్తమరావు లు సన్మానించారు.

## కొత్తగూడెం తెలంగాణ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం ఎన్నిక

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:**



తెలంగాణ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం కొత్తగూడెం కార్యవర్గం ఖమ్మం రిజిస్టర్ ఆఫ్ సొసైటీస్ లో రిజిస్టర్ చేశారు. ఈ మేరకు కార్యవర్గం వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షుడిగా బండి ధర్మారావు ఉపాధ్యక్షుడు గంగాధర రావు, ప్రధాన కార్యదర్శి బండి ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శి దాలి హరిబాబు,కోశాధికారి అర్జీ రాందాస్,కార్యవర్గ సభ్యులు కళ్యాణి మోహన్ రావు, బండి సాంబాశివరావు, కోన వెంకటేష్, దుర్గాప్రసాద్ కళ్యాణి,ధర్మరాజు జమ్మ, సలహాదారులు బండి గణేష్, ఏడుకొండలు బంగారి లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం

**రుద్రంపూర్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీలో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్యా, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్ పాల్గొన్నారు. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ కే.సమ్మయ్య పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజెంట్ పద్మావతి ఖని బి.రవీందర్, డీజీఎం(పర్సనల్) బి.శివకేశవరావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీరమేష్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, డిజిఎం (ఈఎం) ఏరియా వర్క్ షాప్ టి.శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ లక్షణమూర్తి, ఐటి మేనేజర్ కే. శేషశ్రీ, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, సీనియర్ పిఓలు మజ్జి మురళి, పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ అధికారుల తనిఖీలు

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:**





వేసవి రద్దీ దృష్ట్యా మంగళవారం ఆర్పీఎఫ్ ప్రయాణికులు, రైళ్ల భద్రతను కట్టుదిట్టం చేసింది. ఈ విషయంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ భద్రాచలం రోడ్డులోని టీఎస్ఆర్ కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ మట్టే సాయి, ఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంతం, రైళ్లలో మంటలు కలిగించే, మాదకద్రవ్యాల రవాణా కోసం తనిఖీలు నిర్వహించారు. ట్రాక్‌లపై అతిక్రమించడం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు, లగేజీలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్/ ఆర్పీఎఫ్/ భద్రాచలం రోడ్డులోని ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.

## జిల్లా న్యాయవాదుల సంఘంతో ట్రైనీ ఎస్సైల ఇంటరాక్టివ్ ప్రోగ్రాం




**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:**

వృత్తిపరమైన శిక్షణలో భాగంగా, శిక్షణలో ఉన్న సబ్ ఇన్‌స్పెక్టర్లు మంగళవారం జిల్లా న్యాయవాదుల సంఘం కార్యనిర్వహణ కమిటీ సభ్యులతో ఇంటరాక్టివ్ సెషన్‌లో పాల్గొన్నారు. కేసులు, వాటికి సంబంధించిన వివరాలు, కేసులను చేదించడంలో మెళకువలు, సాక్షాల సేకరణ, పలు రకాల కేసులు, సెక్షన్లు తదితర విషయాలపై వారు పరస్పరం చర్చించుకున్నారు. శిక్షణలో ఉన్న ఎస్సైల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, బార్ అసోసియేషన్ సభ్యులు, ట్రైనీ ఎస్సైలు పాల్గొన్నారు.

# బాల బాలికలు తగు శిక్షణ తో నృత్యాలలో రాణించాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**




**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 29 – ప్రభాతవార్త:**

నేటి బాలబాలికలు తగు శిక్షణతో నృత్యంలో రాణించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా పాల్వంచలో జన హిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ బేర శ్రీలక్ష్మి నాయకత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా నాట్యాచార్యులు విగ్రహానికి, జ్యోతి ప్రజ్వలన చేసి కొత్వాల నృత్య పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... జనహిత ఫౌండేషన్ చైర్మన్ బేర శ్రీలక్ష్మి కోలాటం నృత్యాలు చేయటంలో, నేర్పడంలో నిష్ణాతురాలని, ఆమె ఆధ్వర్యంలో వందలాది కోళాట ప్రదర్శనలు నిర్వహిస్తున్నారన్నారు. శ్రీలక్ష్మి సామాజిక సేవ కూడా చేస్తారని కొత్వాల అన్నారు. కళలను కళాకారులను ప్రోత్సహించడం సామాజిక భాద్యత అన్నారు. శ్రీలక్ష్మిదంపతులను కొత్వాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు నాగ సీతారాములు, ఆరోరా చైర్మన్ తాళ్లూరి హరిబాబు, పాల్వంచ కళా పరిషత్ చైర్మన్ వేముల కొండలరావు, ఏ. ఎస్. ఐ కమల కస్తూరి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నరసింహ కుమార్, మాలోత్ కోటి నాయక్, సందు ప్రభాకర్, జి. వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన పేదలకే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు వస్తుంది..**

**- ఎవరు అధైర్య పడవద్దు..**

**- అనర్హులను ఇల్లు ఇచ్చి పార్టీకి చెడ్డ పేరు తేవద్దు**

**అంటూ కార్యకర్తలను హెచ్చరించినఎమ్మెల్యే జారే**



**చంద్రుగొండ ప్రభాతవార్త:**

ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ముందుండ లక్ష్యము అని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో పర్యటనలో భాగంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యముగా మీడియా మరియు పత్రికల ద్వారా తెలియజేయునది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు. పేదలకు వరం లాంటిది. గత పది సంవత్సరాల నుండి ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు మాకు ఇల్లు వస్తుందో లేదో తెలియని అయోమయంలో ఉన్నారు. ఫస్ట్ ఫేస్ లో ఇల్లు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. అలాంటి ఆందోళన పడవలసిన అవసరం ఏమీ లేదు.... అర్హులైన ప్రతి పేదవానికి ఇల్లు ఇచ్చి తీరుతామని అన్నారు ఇందిరమ్మ ఇల్లు ఎంపికలో అధికారులు నాయకులు పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీ ఎంపీగా చేసిన జాబితా లో ఉన్న పేర్లను అధికారులను ఇళ్లను పరిశీలించి న తర్వాతనే ఫైనల్ చేస్తారు అన్నారు కమిటీ ఎంపికలో అవుక తవకలు జరిగితే అధికారులు వాటిని గుర్తించి వాటిని మా ముందు మరో రెండు రోజుల్లో పెట్టున్నున్నారని తెలిపారు వాటిలో అనర్హులు పేర్లను తొలగించి అదే గ్రామంలో మరో పేదల పేర్లను ఎంపిక చేయటం జరుగుతుందన్నారు మొదట విడతగా కొన్ని ఇందిరమ్మ ఇల్లు రావడం జరిగిందన్నారు మరికొద్ది రోజుల్లోనే రెండో విడత ఇళ్ల జాబితాలో మిగిలిన వారికి వస్తాయి . ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఈటమే ప్రభుత్వ ముందున్న లక్ష్యమని ఆయన అన్నారు ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు కొన్ని హెచ్చరికల తో పాటు సూచనలు ఇచ్చారు గ్రామాల్లోని ఇల్లు రాలేదని ఆందోళన చేస్తున్న వాళ్ళ ఇంటికెళ్లి వారికి అర్థమయ్యేలా సూచించాలన్నారు నిజంగా అర్హుల . లేక గతంలో వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చిందా వస్తే వారి పేర్లు చూపించి అందుకే మీకు ఇందిరమ్మ ఇల్లుకు అనర్హులు అని తెలియజేయాలని అన్నారు నిజంగా అర్హులుగా గుర్తిస్తే రెండో విడతలో మీకు తప్పనిసరిగా ఇల్లు వస్తుందని చెప్పే బాధ్యత గ్రామాల్లో ఉన్న ప్రతి కార్యకర్తపై ఉందన్నారు అలా కాకుండా ఇందిరమ్మ ఇళ్లకు అర్హత లేని వారి పేర్లను ఎంపిక చేసి పార్టీ పరువు తీయొద్దని హెచ్చరించినారు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవుకుతావుకలు జరగకుండా నిజమైన పేదలకే ఇందిరమ్మ ఇల్లు చేరేలా చూడాలని నాయకులకు అధికారులను కోరినారు ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో దాదాపు 95 కి పైగా ఎంపిక పారదర్శకంగా చేశారని నమ్ముచున్నాను . అన్నారు మిగిలిన ఐదు శాతం కూడా జరగకుండా ఉండేలా చూడాలని అధికారులకు తెలియజేశారు.

# పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**రుద్రంపూర్, ఏప్రిల్ 29 – ప్రభాతవార్త:**

రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2007–2010 సంవత్సరం సివిల్ డిప్లొమా బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం కళాశాలలో జరిగింది. 15ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారంతా... పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా విచ్చేసినటువంటివారు ప్రస్తుత కళాశాల ప్రిన్సిపల్, మాజీ సివిల్ లెక్చరర్ వెంకటేశ్వర్లు, వరంగల్ పాలిటెక్నిక్ కాలేజ్ లెక్చరర్ న్యూరి, ఫిజిక్స్ లెక్చరర్ వినోద్, డ్రాయింగ్ లెక్చరర్ సుబ్రహ్మణ్యం, విశ్రాంతి ఉద్యోగి పాషా, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులను సన్మానించారు. ప్రిన్సిపాల్ సూచన మేరకు కళాశాల భవన మరమ్మతులకు తమ వంతు సహకరిస్తామన్నారు. అనంతరం ఇటీవల మృతిచెందిన తమ తోటి విద్యార్థి నాగేశ్వరరావుకు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన సివిల్ హెచ్ ఓ డి సత్యనారాయణ రెడ్డికి నివాళులర్పించారు. మృతి చెందిన మిత్రుడి కుమారుడి విద్య అవసరాల కోసం లక్ష రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమం యొక్క సమన్వయకర్తలు మంతెన బాలకృష్ణ, బజార్, కీర్తి, స్వర్ణలత , సిద్ధార్థ రెడ్డి, చైతన్య, షబ్బీర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ కలెక్టర్

**కొత్తగూడెం, ఏప్రిల్ 29 – ప్రభాతవార్త:**

నూతనంగా జిల్లాకు నియమించబడిన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ మంగళవారం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్‌ను జిల్లా కలెక్టర్ అభినందించారు.






## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**చంద్రుగొండ ప్రభాతవార్త**



చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న 30 మంది కి సంబంధించి నముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ మంగళవారం చంద్రుగొండ స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన హాజరైనారు సీఎంఆర్ చెక్కులను 30 మంది చెక్కులను ఆయన చేతుల మీద అందజేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందజేయడం జరిగిందన్నారు అదేవిధంగా పలువురికి ఎల్వోసి కూడా అందజేయడం జరిగిందన్నారు మండలంలో ఎవరైనా ఆర్థిక స్తోమత లేక హాస్పటల్లో చికిత్స చేయించుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలోని తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో అశోక్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ నాయక్ మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి నల్లమోతు రమణారావు తుమ్మలపల్లి సురేష్ కిరణ్ రెడ్డి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీబిడలపై మారణకాండను నిలిపివేయాలి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 29 – ప్రభాతవార్త:**



చతిస్గడ్ రాష్ట్రంలో నాలుగు వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో, 70 కోట్ల టన్నుల, లక్షల కోట్ల రూపాయల ఇనుపరాయి, బొగ్గు బాక్సైట్, గ్రానైట్, క్రాడ్జ్ లాంటి అతి విలువైన 40 రకాల దేశ ప్రజల ఖనిజ సంపదలను ఆదానీ అంబానీ జిందాల్ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం ఆరోపించారు. ఆదివాసి ప్రాంత నిబంధనలన్నీ తుంగలో తొక్కి అప్పజెప్తున్న సందర్భంలో ఈ దేశ ప్రజల సంపదను కాపాడుకోవడం కోసం కాపలా కాస్తున్న ఆదివాసి బిడ్డలను అడవి నుంచి దూరం చేయటానికి మావోయిస్టుల పేరుతో శత్రుదేశంపై యుద్ధం చేయవలసిన సైన్యంతో మన దేశ బిడ్డలని ఆపరేషన్ కగార్ ద్వారా వేలాది మందిని కాల్చి చంపడాన్ని నిలిపివేయాలి. వెంటనే మేధావుల ద్వారా మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి దేశంలో నిజమైన శాంతి నెలకొల్పి కేంద్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరపించుకోవాలి .2026 మార్చి నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామంటున్న కేంద్ర ప్రభుత్వం ముందుగా దీనిని శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక సమస్యగా దీనికి అంతటికి మూలమైన 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ప్రజల పేదరికాన్ని సామాజిక అసమానతలను నిర్మూలించాలని అప్పుడు మావోయిస్టు అనే సమస్య ఉండదని ఈ నిజాన్ని మానవ సమాజం మొత్తం ఆలోచించాలని స్మశాన శాంతి కాకుండా నిజమైన శాంతి కోసం చర్చలకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రజలు ప్రజాస్వామిక వాదులను అన్ని వర్గాల ప్రజలను కోరుతున్నాము.

# పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ..

**మధిర ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**



ఇటీవల కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన యాత్రికులపై ఉగ్రవాదులు సృష్టించిన నరమేధంలో అసువులు బాసిన 27 మంది భారతీయ పర్యాటకులకు సంతాపం తెలుపుతూ సంఘటనను ఖండిస్తూ మధిర టీవీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని టీవీ పాఠశాల నుండి ప్రధాన వీధుల మీదుగా ప్రపంచశాంతి వర్ధిల్లాలి, భారత్ మాతాకీ జై, పాకిస్తాన్ డౌన్ డౌన్, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మధిర టీవీఎం వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు లింగంపల్లి వెంకాయమ్మ వాకర్స్ క్లబ్ ముఖ్య సభ్యులు మాట్లాడుతూ, ఉగ్రవాదం పై ప్రతి భారతీయ పౌరుడు బాధ్యతమైన పోరాట పటిమను వ్యక్తం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు మద్దతుగా నిలవాలని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రధాని మోడీ నేతృత్వంలో కఠిన చర్యలు చేపట్టాలని, విశ్వ గురువుగా ఉన్న మన దేశం శాంతియుత మార్గంలో ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా ఉన్న సమయంలో పాకిస్తాన్ లాంటి ఉగ్రవాద ప్రేరేపిత దేశాలు క క్షకట్టి ఉగ్రవాద చర్యలకు పాల్పడడాన్ని ప్రపంచ వేదికగా నిలదీయాల్సి న అవసరం తో పాటు సరైన బుద్ధి చెప్పాల్సి న సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు యువకులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి: ఎంఈఓ

**మధిర ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**

మధిర ఇండోర్ స్టేడియంలో మే 1 నుండి నిర్వహించనున్న కబడ్డీ బ్యాడ్మింటన్ లో శిక్షణ సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వై ప్రభాకర్ కోరారు. మధిర, పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు, క్రీడాకారులకు మధిర మండల కేంద్రంలో గల ఇండోర్ స్టేడియంలో సింథటిక్ మ్యాట్ పై కబడ్డీ, బ్యాడ్మింటన్ లో ప్రతి క్రీడలో నైపుణ్యం కలిగిన కోచ్ లను ఏర్పాటు చేసి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ..దీశ్రీవీ సునీల్ రెడ్డి ఆదేశాలతో మే 1 నుండి జూన్ 6 వరకు వేసవి శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగినట్లు ఎంఈఓ తెలిపారు. వేసవి శిబిరాలు పిల్లలకు శారీరక ఫిట్నెస్ మరియు సృజనాత్మకతను పెంచుకోవడానికి, పిల్లలు ఆనందంగా గడిపేందుకు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా సమయాన్ని ఆటలపై కేంద్రీకరించడం వలన శారీరకంగా మానసికంగా దోహదపడుతుందని ఎంఈఓ తెలిపారు. మే 1 నుండి జూన్ 6 వరకు ఉ.6 గ్లు 8 తిరిగి సా. 5గ్లు 7 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న ప్రతి క్రీడాకారుడు విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు యువకులు వారి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇందుకుగాను మధిర ఇండోర్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కమ్ ఇన్చార్జి ప్ర చిన్ని శిరీ (98491 25569), కబడ్డీ కోచ్ రీ.ప్రవీణ్ కుమార్ (9866657209), బ్యాడ్మింటన్ కోచ్ సునీల్ (85230 67614) లను సంప్రదించాలని కోరారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులను బంధించిన గ్రామస్తులు

**- ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హులను తొలగించండి**

**- అర్హులకు ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోండి**

**ముదిగొండ ప్రభాతవార్త :**





తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు ఒకటి అందులోనే భాగంగా ఇందిరమ్మ ఇండ్ల తుది జాబితా విడుదల చేశారు. ముదిగొండ మండలంలోని వనంవారి కిష్టాపురం గ్రామాలలో తుది జాబితాను చూసిన గ్రామస్తులు అధికారులపై వాగ్వాదానికి దిగారు ఈ జాబితాలో చాలావరకు అనర్హుల పేర్లను నమోదు చేశారని వారి పేర్లు వెంటనే జాబితా నుంచి తొలగించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు రావాలని నినాదాలు చేస్తూ అధికారులను గ్రామపంచాయతీ కార్యాలయంలో బంధించి నినాదాలు చేశారు. పండ్రేగుపల్లి గ్రామంలో కూడా ఇదేవిధంగా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని గ్రామానికి చెందిన కొంతమంది మండల కార్యాలయం నందు ఆందోళన లు చేపట్టారు. అనంతరం ఎంపీడీవో కి వినతి పత్రం ఇచ్చి అర్హులకు ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**- సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన జేఏసీ**

**- జిఎం పర్సనల్ కవిత గారికి వినతి పత్రం సమర్పణ**

**కొత్తగూడెం, ఏప్రిల్ 29 – ప్రభాతవార్త:**



సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని అన్ని విభాగాలలో ఉన్న 35,000 మంది కాంట్రాక్ట్ కార్మికులకు కాల్ ఇండియా వేతనాలు ఇతర హక్కుల సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సింగరేణి కాంక్రీట్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిఎం పర్స నల్ కవిత నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నాకు ఐ ఎఫ్ టు యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్ అధ్యక్షత వహించగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు, హెచ్ఎంఎస్ నాయకులు గోడ రమేష్, టిఎన్టియుసి,నాయకులు కోటయ్య తదితరులు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 35,000 మంది కాంట్రాక్ట్ కార్మికులను ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారికి చట్టమైన చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు 2013 నుండి అమలు చేయాల్సి ఉండగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఇంతవరకు పెంచి అమలు చేయడం లేదని కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలని వారు అన్నారు కమిటి వేతనాలు అమలు చేస్తామని ఆనాడు ప్రజల బాలు పలికి ఈనాడుకు అధికారంలోకి వచ్చిన వారు కూడా ఆ వేతనాలు అమలు చేయడం లేదని వారు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా వేలకోట్ల రూపాయల లాభాలు ఉన్నామని చెబుతున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కనీసం వేతనాలు పెంచే పరిస్థితి లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెరగపోవడంతో తీవ్ర దుర్భర జీవితాలను గడుపుతున్నారని వారు సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు జాతీయ పండుగ మాస్టర్లు అమలు చేయాలి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎం పీఎఫ్ చిట్టీలు ఇవ్వాలి స్టాఫ్ నర్స్ బాయిలు మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలి ఉచిత వైద్య సౌకర్యం విద్య సౌకర్యం ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ఇవ్వాలని ఎలక్ట్రికల్స్ కాంట్రాక్ట్ కార్మికుల గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు అలీముద్దీన్ రామకృష్ణ కరుణ నాగలక్ష్మి రాధా నిర్మల సంధ్య కృష్ణా నరసింహ భగవాన్ ప్రభాకర్ పోశం, ఆంజనేయులు అసిఫ్ వలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాం..

**- రేకు పాయింట్లో డీలర్లకు, సొసైటీలకు అందించిన వైనం..**

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 29 :**



రైతులకు రాబోయే వ్యవసాయ ఖరీఫ్ సీజన్ కు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసిరి పుల్లయ్య తెలిపారు. మంగళవారం పందిలపల్లి లో గుడ్ షెడ్డు లో రేకు పాయింట్ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందిల్లపల్లి రేకు పాయింట్ కి సిఐఎల్ ఫెర్టిలైజర్ కంపెనీకి సంబంధించిన 20:20:0:13, ఫెర్టిలైజర్ 1300 టన్నులు రావడం జరిగింది అన్నారు. ఈ పెర్టిలైజర్ ను జిల్లాలో ఉన్న డీలర్లకు సొసైటీలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు కావున రైతులందరూ ఈ మందు కట్టలను సద్వినియోగం చేసుకోవాలని రాబోయే వ్యవసాయ సీజన్లో వీటిని ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. ఈ రేకు పాయింటును మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని ఎస్ మానస వివిధ కంపెనీలకు సంబంధించిన డీలర్లు, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో టెక్నికల్ ఏవో పవన్ కుమార్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# 139వమేడేవాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఏఐటీయూసీ...

**సత్తుపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**



ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలను మే ఒకటో తారీఖున అత్యంత ఘనంగా జరుపుకోవడానికి కార్మికులందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని జేవిఆర్ఓసి కిష్టారం ఓసి లలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో139వ మేడే వాల్ పోస్టర్ లను మంగళవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ కార్యదర్శి వీరస్వామి హాజరై గురువారం జరిగే మేడే ఉత్సవాలకు కార్మిక సోదరులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, బ్రాంచి సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్, బ్రాంచి ఉపాధ్యక్షులు దారా భీమయ్య, బ్రాంచి జాయింట్ కార్యదర్శి భరణి, జెవిఆర్ పిట్ కార్యదర్శి నరసింహ రావు, కిష్టారం పిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, కాగితంవెంకటేశ్వర్లు, ఉపేంద్ర చారి, రొంటాల సురేష్, కంచ శ్రీనివాస్, కోన వెంకటేశ్వర్లు, మధుబాబు, సుధాకర్ మోతిలాల్, బుగ్గ సుధాకర్, యాకూబ్ పాష, నాజర్, శేఖర్ చారి, శ్రీకాంత్, మహేష్, బి శంకర్, వీరభద్రుడు, ఏడుకొండలు, రామచందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు .

# భూ భారతి చట్టంపై రైతుల అవగాహన

**-భూభారతి చట్టంతో నిజమైన రైతులకు న్యాయం**
**-ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్యలకు పరిష్కారం**
**-అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**బూర్గం పహాడ్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:**

ప్రజల కోసం, ప్రత్యేకంగా రైతుల భూములపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక నందు భూ భారతి చట్టం అవగాహన సదస్సును పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకుంటే నిర్దేశించిన సమయంలో స్థానిక తాసిల్దారులు పరిష్కరిస్తారన్నారు.ఈ చట్టం ద్వారా భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి రెవెన్యూ శాఖను బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలట్ స్టడీ కోసం ప్రత్యేకించి కొన్ని మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపుతుందని పేర్కొన్నారు. వివాదాలకు తావు లేకుండా రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణలకు ఆస్కారం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయనున్నట్లు చెప్పారు. వారసత్వంగా వచ్చిన భూములకు ముందు సమగ్ర విచారణ చేస్తామన్నారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు.భూభారతి కొత్త చట్టం ద్వారా హక్కులు, భూ సమస్యలు వెంటనే



పరిష్కారమవుతాయని, నిజమైన భూ యజమానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో అప్పీల్ వ్యవస్థ ఉందని తహసీల్దార్ జారీ చేసిన ఆర్డర్ పై ఆర్డీవోకు, ఆర్డీవో జారీ చేసిన ఆర్డర్ పై కలెక్టర్ కు అప్పీలు చేసుకునే వెసులు బాటు తీసుకువచ్చిందని వివరించారు. కొనుగోలు, దానం, తనఖా, పాలు పంపకాల ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డుల్లో మార్పు చేసి హక్కుల రికార్డుల్లో మార్పు చేసి పట్టాదారు పాసు పుస్తకాన్ని జారీ చేస్తారని ఈ ప్రక్రియ ఒకేరోజులో పూర్తయ్యే విధంగా చట్టంలో పొందుపరిచారని తెలిపారు. భవిష్యత్తులో ప్రజల భూ సమస్యలు తలెత్తకుండా భూభారతితో చెక్ పెట్టవచ్చన్నారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్ లో భూ మ్యాపింగ్ నమోదవుతుందని తెలిపారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్టు చెప్పారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలను కలెక్టర్ స్వయంగా సమావేశంలో వివరించారు. మండలానికి చెందిన రైతుల నుంచి భూసంబంధిత ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సమీక్షించి పరిష్కార విధానాలను తెలిపారు. రైతులు అడిగిన ప్రతి సమస్యకు కలెక్టర్ సవివరంగా వివరణ ఇచ్చారు. భూభారతి చట్టంపై తహసీల్దార్లు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు.

**-భూభారతి చట్టంతో నిజమైన రైతులకు న్యాయం**

**-ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు.**

గత ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ధరణి పోర్టల్ తో భూమిని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్న భూమి హక్కు గల నిజమైన రైతులకు అన్యాయం జరిగేలా డబ్బు ఉన్నవారికి పట్టా పాస్ బుక్ లో అందించిందని అలాంటి ధరణిని ఇందిరమ్మ రాజ్యంలో తొలగించి నిజమైన రైతులకు న్యాయం జరిగే విధంగా భూమాత పేరుతో కొత్త చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రవేశపెట్టిందని పిన్నపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రైతుల క్షేమమే రాష్ట్ర ప్రభుత్వం దేయమని అన్నం పెట్టే రైతుకు కష్టాలు రాకూడదని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో భూభారతి తో సామాన్య రైతులకు అటువంటి ఇబ్బందులు లేకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేలా ఎంఆర్ఓ, ఆర్డిఓ ,అడిషనల్ కలెక్టర్, కలెక్టర్, సిసిఎల్ సాయిలో పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తున్నామన్నారు. రైతుబంధు కోసం ఆనాటి ప్రభుత్వం 2020 న ధరణి చట్టం తీసుకొచ్చి భూమి కొనుక్కొని ఆ భూమి రిజిస్ట్రేషన్ చేస్తే మరికొన్ని డబ్బులు ఖర్చు చేసి వీరందరూ ఆన్లైన్లో అప్లై చేసుకుంటే తప్పకుండా వాళ్లకి పట్టా ఇస్తామని ఆనాటి ప్రభుత్వం ప్రజలకు మోసం చేసిందని కానీ దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 28, మంది రైతు దరఖాస్తులు ఎటువంటి పరిష్కారం చూపలేదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కారం చేశామన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తాసిల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించి తద్వారా దరఖాస్తులు సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ రెండు నాటికి రాష్ట్ర అవతరణ దినోత్సవ నాటికి పరిష్కారాలు చూస్తామన్నారు. ఈ అవగాహన సదస్సు లో ఆర్డీవో కే.దామోదర్ రావు, , ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఏడిఏ తాతారావు ,తాసిల్దార్ ముజాహిద్, మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి, వెటర్నరీ డాక్టర్ రవీందర్ నాథ్ ఠాగూర్, డిప్యూటీ తహసిల్దార్ రామ్ నరేష్, వ్యవసాయ శాఖ అధికారి శంకర్, ఎంపీఓ బాలయ్య , ఎస్ఐ రాజేష్, మండలంలోని పలు శాఖ అధికారులు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**-భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల సత్వర పరిష్కారం**
**-ఎమ్మెల్యే డా.తెల్లం, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలం పట్టణంలోని రైతు వేదికలో భూభారతి పోర్టల్ అమలులో భాగంగా భూభారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్, శిక్షణ కలెక్టర్ శర్మతో కలిసి భూభారతి చట్టం అమలుపై రైతుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిదని, భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ)ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి,



ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 ప్రకారము భూమి హక్కులు మరియు



భూ సమస్యల సత్వర పరిష్కారం జరగడానికి అవకాశం ఉందని, మారుమూల ప్రాంత గిరిజన రైతులు మీ యొక్క భూ సమస్యలను ఈ భూభారతి చట్టం ద్వారా శాశ్వతంగా పరిష్కారం చేసుకోవచ్చని రైతులకు సూచించారు. తప్పనిసరిగా మారుమూల ప్రాంత గిరిజన రైతులు ఈ భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు సంబంధిత రెవెన్యూ అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని, భూ సమస్యల విషయంలో అధికారులు ఎవరైనా సహకరించకపోతే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి కానీ, నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ శ్రీనివాసరావు, రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

**-కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**చర్ల, ప్రభాతవార్త :**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలంలోని చత్తీస్ఘడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రంపాడులో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ హాజరై మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే మహిళలకు,చిన్న పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై లు కేశవ,కార్తీక్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు వాస్తవ్యులు నారాయణరావు, రుక్మిణి దంపతులు రూ.1,00,116ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



## కుసుమ హరినాధబాబా దేవస్థాన నూతన ట్రస్ట్‌బోర్డు కమిటీ నియామకం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలో గల శ్రీకు సుమ హరినాధబాబా వారి దేవస్థాన నూతన ట్రస్ట్‌బోర్డు కమిటీని మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీచే భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సమక్షంలో దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్‌పెక్టర్ ఈ.వెంకటేశ్వర్లు, కార్యనిర్వహణాధికారి జీ.సుదర్శన్ ప్రమాణస్వీకారం చేయించారు. ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా వై.శ్రీనివాసరావు, సభ్యులుగా కృష్ణార్జునరావు, సీత, సుజాతలు నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆఫీషియో, దేవాలయ అర్చకుడు ఎస్.నరసింహాచార్యులు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 30 రాత్రి విద్యుత్ లైట్ల బంద్ నిరసన సక్సెస్ చేద్దాం..

**- కేంద్రానికి కనువిప్పు కలిగిద్దాం**

**- మీడియా సమావేశంలో అఖిలపక్ష నాయకులు**



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా, ముస్లిం పర్సనల్ లాకు వ్యతిరేకంగా వక్ఫ్ చట్ట సవరణ చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 30 వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 9 గంటల 10 నిమిషాల వరకు ఇండ్లు, దుకాణాల్లో లైట్లను బందు చేయాలని ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు ఖమ్మం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో సమావేశమైన అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు . కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ ముస్లిం మైనార్టీల తో పాటుగా లౌకిక ప్రజాస్వామ్యవాదులు అందరూ 10 నిమిషాల పాటు లైట్లు బంద్ చేసి వినూత్న నిరసనను తెలపాలని కోరారు. తక్షణమే వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం నగరం లోని టీ ఎన్ జి ఓ ఫంక్షన్ హాలులో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఖమ్మం జిల్లా యూనిట్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అఖిల పక్ష రాజకీయ పార్టీలు , ప్రజాసంఘాల నేతలు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఖమ్మం జిల్లా జేఏసీ సభ్యులు మోలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మి, ఇల్యాస్, అజహరుద్దీన్, షేక్ అబ్దుల్ రషీద్ రాజకీయ పార్టీల నాయకులు పాత్రికేయులతో మాట్లాడారు. ముఫ్తీ జలాలుద్దీన్ ఖాస్మీ, ముహమ్మద్ సాదిక్, మొహమ్మద్ అసద్, జైనుల్ అబిదీన్,లు మాట్లాడారు. వక్ఫ్ సవరణ2025 చట్టం రద్దు కోసం అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ఏకమై ఐక్య న్యాయ పోరాటాలతో తమ హక్కులు సాదించుకుంటామని కేంద్రాన్ని వారు హెచ్చరించారు. వక్ఫ్ అంటే ఇస్లామీయ పరిభాషలో ధార్మిక అవసరాల కోసం, లేదా ప్రజా సంక్షేమం కోసం అల్లాహ్ మార్గంలో దానం చేసిన ఆస్తి. అని కమిటీ తెలిపింది. ఒక వ్యక్తి తన వ్యక్తిగత ఆస్తిని దైవ మార్గంలో శాశ్వతంగా దానం చేయడం. ఆ ఆస్తిని అమ్మడం గాని స్వప్రయోజనాలకు వాడుకోవడానికి గాని ఏ మాత్రం ఆస్కారం ఉండదని అన్నారు... వక్ఫ్ భూములను సాధారణంగా మసీదుల నిర్మాణం, స్మశాన వాటికలు, మదర్సాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల నిర్మాణం తదితర ఈ కొత్త చట్టం రాజ్యాంగ అధికరణ 14,15,16,25,26, 300 ఏ కు విరుద్ధం అని,ఇది పూర్తి అప్రజాస్వామికమని కమిటీ పేర్కొంది. వక్ఫ్ తలుచుకుంటే ఎవరి ఆస్తినైన అక్రమించు కోగలదనే తప్పుడు ప్రచారం, సమాచారాన్ని వ్యాప్తి చేసి ప్రజల్లో అపోహలు సృష్టించే కుట్రకు ప్రయత్నం జరుగుతుందని తాము భావిసున్నామని అన్నారు. ఈ కొత్త చట్టంను రద్దు చేసి వందల సంవత్సరాల మసీదులకు, మదర్సాలకు, ఆశుర్ ఖాన, స్మశాన వాటికలకు, ఈద్గా, దర్గాలకు పత్రాలు సమర్పించాలని చెబుతుందని, ఇది సాధ్యపడే విషయమేనా? అని, ఇది రాజ్యాంగం కల్పించిన 26 వ నిబంధనకు విరుద్ధం కాదా ? అని వారు ప్రశ్నించారు.. ముస్లిం మైనారిటీలను విభజించే ఆలోచన దిశగా వ్యవరిహిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి చెక్ పెట్టేందుకు నిరసన కార్యక్రమాలలో భాగంగా విద్యుత్ లైట్లను ఆపి వేసే నిరసన కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వారు వెల్లడించారు.. పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, సిపిఎం ఖమ్మం కార్యదర్శి వై విక్రమ్ , బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మచ్చా వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్)జిల్లా కార్యదర్శి గోగినెపల్లి వెంకటేశ్వర్లు, ఎంఎల్ పార్టీ కార్యదర్శి మధు, సేవాలాల్ సేన అధ్యక్షుడు కిషన్ నాయక్, మాల మహానాడు అధ్యక్షులు కొట్టే సుధాకర్, తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ చట్ట సవరణను రద్దు చేసే వరకు సమైక్యంగా పోరాటం చేద్దామని ఎందుకోసం తమ పార్టీలు పూర్తిస్థాయిలో అండగా ఉంటాయని పేర్కొన్నారు.

# మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- అఖిల పక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపు**



**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ఈ చర్యను నిరసిస్తూ మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజలకు అఖిల పక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది. మంచికంటి భవన్లో అఖిలపక్ష కార్మిక సంఘాల జిల్లా స్థాయి సంయుక్త సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు పాల్వంచ కృష్ణ, ఐఎన్టియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కె. రాంసింగ్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కార్మికులకు సంబంధించి ఏ చట్టాన్ని కార్మికుల పట్ల అభిమానంతోనో, వారి బాధలు గమనించో ఏ ప్రభుత్వం చేయలేదని భారతదేశ కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనక దశాబ్దాల పోరాటం దాగి ఉందన్నారు. అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాసేందుకు సిద్ధమైందన్నారు. మోడీ యాజమాన్యాల లేదా శ్రమ దోపిడీదారుల పక్షాన పని చేస్తున్నారని కార్మిక సంఘాల నేతలు ఆరోపించారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుండా ఉన్న చట్టాలను తొలగించి కార్మికులకు పని భద్రత లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. దశాబ్ద కాలంలో మోడీ ప్రభుత్వం సంఘటిత అసంఘటిత కార్మికుల కొరకు ఖర్చు చేసిన మొత్తం లక్ష కోట్లు కూడా లేదని కాని కార్పొరేట్ సంస్థల కోసం రూ. 16.53 లక్షల కోట్లా రుణాలను మాఫీ చేశారని వారు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెరిగిన ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాన్ని పెంచాల్సింది పోయి తగ్గించిందన్నారు. రోజుకు రూ.70లకు కనీస వేతనాన్ని కుదించడం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యగా వారు అభివర్ణించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా జరిగే ఈ సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతునివ్వాలని సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, నరాల నరేష్ నాయుడు (ఐఎన్టియుసి), విష్ణువర్ధన్ (సిఐటియు). ఎ. వెంకటరెడ్డి, ఐ. వెంకన్న అధ్యక్షత వహించగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సిఐటియు కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, టియుసిఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు నీలం రాజేష్, ఐఎన్టియు నాయకులు గుగులోత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# 57 డివిజన్ లో ఢిల్లీ బృందం సర్వే



**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని 57వ డివిజన్లో ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం మంగళవారం సర్వే చేసింది. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ఢిల్లీ ప్రతినిధులు డివిజన్లో సర్వే చేశారు. నిరుపేదలు నివాసం ఉంటున్న ప్రాంతాలలో వారి జీవన స్థితిగతులు ,పారుశుద్ధ్య పనులు , అభివృద్ధి కార్యక్రమాల అంశంలో స్థానిక ప్రజల నుంచి ప్రత్యక్షంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ చేస్తున్న అభివృద్ధి పై ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రఫీదా బేగం ముస్తఫా, డివిజన్ వాసులు పాల్గొన్నారు.




# గార్బేజ్ రోడ్డుపై వేస్తే ఫైన్

**- శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య**



**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 16 డివిజన్ లో గార్బేజ్ రోడ్ మీద వేసినందుకుగాను మున్సిపల్ శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య 2000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. రోడ్లపై గార్గేజ్ వేస్తే ఫైన్ తప్పనిసరి అని నగర ప్రజలకు సూచించారు. అలాగే 41 డివిజన్ మమతా రోడ్లు ఖాళీ ప్లాట్స్ యజమానికి వారి ప్లాట్ శుభ్రం చేసుకోమని చెప్పిన చేయకుండా మొత్తం చెత్త తో నిండి ఉన్నందున వారికి 1000 రూపాయలు జరిమానా విధించి ఫ్లాప్ ని శుభ్రం చేసి అక్కడ చెత్త వేయరాదు అని ప్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. 49వ డివిజన్ లో కన్స్రక్షన్ మెటీరియల్ కాలువ లో పడి కాలువలో వాటర్ పోకుండా అక్కడ వారికి ఇబ్బంది కలగడంతో ఆ బిల్డింగ్ యజమానిది వ1000 రూపాయలు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, 16వ డివిజన్ జవాన్ రమేష్, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి చేయూత



**ఖమ్మం ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ఖమ్మం నగరానికి చెందిన బ్రీత్ హాస్పిటల్ నిర్వాకులు డాక్టర్ గోపగాని సురేందర్ ఆర్థిక సహాయాన్ని అందించారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన బాల బోయిన రమేష్ కుమారుడు బాల బోయిన రామ్ చరణ్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 467 మార్కులు సాధించినందుకు గాను మరింత ప్రోత్సాహకంగా ఉండేందుకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు.

## ఎల్లాపురం గ్రామంను పరిశీలించిన తహసీల్దార్

పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 29:



మండల పరిధిలోని ఎల్లాపురం గ్రామంను మండల తహసీల్దార్ అద్దంకి నరేష్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్బంగా అయన గ్రామంలో ఉన్న సమస్యల గురించి స్థానిక ప్రజలను స్వయంగా తెలుసుకోన్నారు. గ్రామనికి అనుకోని ప్రవహించే పెద్ద వాగు వరద సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వరదలు వచ్చినప్పుడు ఎదురయ్యే సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయని తమ సమస్యలను తాసిల్దార్ దృష్టికి స్థానికులు తీసుకుని వెళ్లారు. మెరక ప్రాంతాల్లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని కోరారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకొని వెళ్లారు. స్థానిక సమస్యలను నివేదిక రూపంలో కలెక్టర్ కు తెలియజేస్తామని తాసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, గ్రామస్తులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రజాతోత్సవ సభ విజయవంతం

### - పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 29:



టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఏప్రిల్ 27 న వరంగల్‌లో నిర్వహించిన రజతోత్సవ సభ విజయవంతం అయ్యింది అని, సభకు భారీఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేసినందుకు అ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్బంగా ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో గల అ పార్టీ కార్యాలయంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ పినపాక మండలంలో గల 23 గ్రామ పంచాయితీల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి ఛలో వరంగల్ సభను విజయవంతం చేశారన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి భద్రయ్య, కోలేటి భవానీశంకర్, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, మాజీ జెడ్పీటీసీ దాట్ల వాసుబాబు, పి ఏ సి ఎస్ చైర్మన్ రవివర్మ, నాయకులు పోలిశెట్టి సత్తిబాబు, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, బెడద సురేందర్, మాజీ సర్పంచ్ బాడిశ మహేష్, కంది సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీపీహెచ్‌డీఏ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

కొత్తగూడెం, ఏప్రిల్ 29 - ప్రభాతవార్త:



తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ (టీపీహెచ్‌డీఏ) భద్రాద్రి కొత్తగూడెం డైరీని జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కొత్త డైరీ ప్రాముఖ్యతను కలెక్టర్ నొక్కి చెప్పారు. ఇది వైద్యులకు వారి రోజువారి ప్రజారోగ్య సేవలలో విలువైన సాధనంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో జయలక్ష్మి, కొత్తగూడెం డాక్టర్ మధువరన్, టీపీహెచ్‌డీఏ అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ, డాక్టర్ స్పందన, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ సాయికల్యాణ్‌లు పాల్గొన్నారు.

## నేడు డయల్‌యువర్ డీఎం

### - మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ కె.శ్యాంసుందర్




మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 29 ః

నేడు మణుగూరు ఆర్టీసీడిపో ఆధ్వర్యంలో డయల్‌యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంగళవారం డిపోమేనేజర్ కె.శ్యాంసుందర్ తెలిపారు. బుధవారం సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ప్రజలు డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా 9959225963 నెంబరుకు ఫోన్‌చేయాలని డిపోమేనేజర్ తెలిపారు.

## నూతన రేషన్‌కార్డు అందజేత

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్29 :



మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నూతన రేషన్‌కార్డును లబ్దిదారునికి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 10సంవత్సరాల రేషన్‌కార్డు కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని, ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాండ్ల సురేష్, ఎండీ.రహీంపాష, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ మృతులకు నివాళి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్29 :



ఉగ్రదాడిలో మృతిచెందిన పహల్గామ్ మృతులకు మంగళవారం మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో పహల్గామ్ మృతులకు సంతాపసభ నిర్వహించారు. మృతులకు సంతాప సూచకంగా నివాళులర్పిస్తూ 2నిమిషాలు మౌనం పాటించారు. ఈ దాడి అతనయంత కిరాతకమైన చర్య అని, ఇలాంటి దుశ్చర్యలను ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఎస్డీ నాసర్‌పాష, ఎస్.కుమారస్వామి, మల్లిఖార్జున్, మందా నర్సింహారావు, వి.వెంకటరత్నం, సాంబశివరావు, రాములు, లక్ష్మణరావు, శంకర్, జానీ, సుదర్శన్‌రావు, రామారావు, అంజయ్య, శ్రీనివాస్, ప్రవీణ్, పెరుమాళ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి హెల్త్‌క్యాంప్ విజయవంతం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్29 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, వైద్యఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలోని బాపనకుంట గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైందని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో డాక్టర్ ఇన్నయ్య గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్‌వో ఆర్.భాస్కర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ అవినాష్, మేనేజ్మెంట్ ట్రైనీ సాయిశ్వేత, వైద్యసిబ్బంది అనంతలక్ష్మి, నాగసాయి, గ్రామస్తులు రవి, అంజిబాబు, ఈసాల వెంకటేశ్వర్లు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### - సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్29 :

కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన 4లేబర్ కోడ్‌లను నిలుపుదల చేయాలని, సింగరేణి పరిరక్షణ కోసం కొత్తగనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో నిర్వహించిన ఫిట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికవ్యతిరేక 4లేబర్ కోడ్‌లను తక్షణమే నిలిపివేయాలన్నారు. ప్రత్యేక్షంగా పరోక్షంగా లక్షలమందికి అన్నంపెడుతున్న సింగరేణి పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చేనెల 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బ్రాంచి కార్యదర్శి బి.వెంకటరత్నం, లక్ష్మణరావు, సుమన్, సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, సాయికృష్ణ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జి.ఎం వి.కృష్ణయ్య





ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

ఇల్లందు ఏరియా సింగరేణి రన్స్ గోల్స్ స్టేడియం 24 ఏరియా నందు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ వారి ఆధ్వర్యం లో మంగళవారం ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి పిల్లలకు ఫుట్ బాల్ మరియు బాస్కెట్ బాల్ క్రీడలలో శిక్షణ ఇస్తున్నామని, తద్వారా పిల్లలకు శారీరకంగా, మానసికంగా ఎంతో దోహద పడతాయని, పిల్లలు చిన్నతనం నుంచే క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, వేసవి సెలవుల్లో సెల్ ఫోన్లు వాట్సప్ లతో కాలయాపన చేయకుండా క్రీడల పై దృష్టి పెట్టాలని, శిక్షకులు చెప్పిన మెళుకువలను పాటిస్తూ రాణించాలని, ఇందులో భాగంగా బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ క్రీడలను 25 రోజులపాటు ఈ శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణను నిర్వహించడానికి అనుభవజ్ఞులైన శిక్షకున్ని నియమించడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, ఎస్టేట్ ఆఫీసర్ శివ వీరకుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ సాయి స్వరూప్ , అధికారుల సంఘం నుంచి పవన్ కుమార్, గుర్తింపు సంఘం నుండి బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్యం సంఘం నుండి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మెహబూబ్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రమేష్ సింగ్, ఫుట్ బాల్ కోచ్ రాకేష్, బాస్కెట్ బాల్ కోచ్ సుమిత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై పని గంటల పెంపుదలను నిరసిస్తూ మేడే ను జరపండి



ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

లేబర్ కోడ్స్ రద్దుకై పని గంటల పెంపుదలను నిరసిస్తూ మేడే ను జరుపుకోవాలని టి యు సి ఐ నాయకులు కోరారు. టి యు సి ఐ 139వ మే డే సందర్భంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్ కై సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ సామాజిక భద్రతకై జీవించడానికి సరిపడే లీవింగ్ వేతనాలకై పిఎఫ్ ఈఎస్ఐ సంక్షేమ బోర్డులకై పోరాడాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోరుతూ పల్లెల్లో పట్టణాల్లో కర్మాగారాలలో మేడేను నిర్వహించాలని పిలుపులో భాగంగా ఈరోజు ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్లోని ఐతా ఫంక్షన్ ఆవరణలో అమాలి కార్మికుల మస్టర్ అడ్డా వద్ద మేడే ప్రచార సభ బోళ్ల సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ పావలి, పాయం వెంకన్న ఇల్లందు ఏరియా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ. అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ లేదని సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యత అన్నారు కానీ ఆ బాధ్యతను మరిచిపోయారు అన్నారు. ఒకవక్క కార్పొరేట్లకు 15 లక్షల కోట్ల రాయితీలు కారు చౌకగా ప్రభుత్వ రంగ సంస్థల అప్పగింత, విదేశీ పెట్టుబడులకు బార్ల గేట్లు తెరిచారన్నారు. పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలపై కోతలు పేదలకు ఇచ్చే సంక్షేమాలను ఉచితాలని అట్టి ఉచితాలు మంచివి కావని దీనితో ప్రజలు సోమరులుగా తయారవుతున్నారని వ్యాఖ్యానిస్తున్న సుప్రీంకోర్టు జడ్జిలకి, లక్షల కోట్ల రాయితీ పొందే కార్పొరేట్లు బ్యాంకులను లూటీ చేసే విజయ మాల్యలు కనబడట లేదా చాలీచాలని జీవితాలతో బతుకు బండి లాగిస్తున్న శ్రమజీవులపై ఇంత కంటగింపు కార్మికులు పదుల సంవత్సరాలుగా కూడా పెట్టిన ప్రావిడెంట్ ఫండ్ కనీస పెన్షన్ ఒక వెయ్యి రూపాయల సేవ పేరుతో ఎంపీ ఎమ్మెల్యేలు అయిన వారికి లక్షలాది రూపాయల పెన్షన్ పొందుతున్నారు. మరి కార్మిక ఉద్యోగులు కూడా పెట్టిన సొమ్ము పోయి ఎందుకు కనీస పెన్షన్ 9000 పెంచడం లేదు. మేడే సందర్భంగా ఈపీఎఫ్ పెన్షన్ అసంఘటిత కార్మిక పెన్షన్ 9000 సాధనకై పోరాడాలి అన్నారు. హమాలీలకు తక్షణమే పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. ఈ సమావేశంలో, హమాలీ యూనియన్ అధ్యక్షులు గట్టు ఎలేందర్, మోటం సంపత్ బాణ్యు శీను, చంద్రమౌళి, రాజశేఖర్ సందీప్, సాయి, నాగేష్, రామచంద్ర దుర్గారావు పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా అడ్డుకుంటున్న కమిటీ సభ్యులు..

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఇల్లు మంజూరి చేస్తానని హామీ ఇచ్చినా స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు తనకు రాకుండా అడ్డుకుంటున్నారని ధరావత్ కైలాస బాయ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ 13వ వార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పాదయాత్రలో భాగంగా ఇల్లెందుకు వచ్చిన నాటి పిసిసి అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వమే వస్తుంది, ఇల్లు మంజూరు చేయిస్తానని మెడలో దండ వేసి మరి హామీ ఇచ్చారని తెలిపారు. అన్ని అర్హతలు ఉన్న తనకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాలో పేరు మొదటి స్థానంలోనే ఉందన్నారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ప్రకటించిన తుది జాబితాలో తన పేరు లేదన్నారు. మున్సిపల్ కమిషనర్, వార్డ్ ఆఫీసర్ ను అడిగినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వికలాంగురాలైన నేను చివరకు కమిటీ సభ్యులను అడుగుతే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. జెకె ఓసి నిర్వాసితురాలైన మా కుటుంబం సింగరేణి సంస్థ ఇచ్చిన స్థలంలో చిన్నపాటి గూడు ఏర్పాటు చేసుకుని, కుట్టు మిషన్ తొక్కుకుంటూ తల్లితో కలిసి దుర్భర జీవితాన్ని గడుపుతున్నామన్నారు. వర్షాకాలంలో అయితే ఇల్లు కురిసి తడిసిపోతామని, ఎండాకాలం అయితే పైన రేకుల వేడికి తట్టుకోలేకపోతున్నామని అన్నారు. తనకు బిల్డింగ్ ఉందని అధికారులను తప్పుదోవ పట్టిస్తూ, తనకు ఇల్లు మంజూరు కాకుండా అడ్డుకుంటున్నారన్నారు. తనకు ఆ భవనం ఎక్కడుందో నిరూపించాలని విజ్ఞప్తి చేశారు. తన స్థానంలో మరో పేరుని ఇరికించి తన పేరును తొలగించాలని చూస్తున్నారని తెలిపారు. వారు ప్రకటించిన జాబితాలో స్థానికంగా లేనివారు, ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తన పరిస్థితిని అర్థం చేసుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేడుకొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## తహసీల్దారుగా బాధ్యతల స్వీకరణ

గుండాల,ఏప్రిల్ 29 ప్రభాతవార్త :



గుండాల తహసీల్దారుగా రాజారావు మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఇమ్మానియేల్ మణుగూరుకు బదిలీ అయ్యారు. కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం నుంచి రాజారావు గుండాలకు తాసిల్దారుగా బదిలీ పై వచ్చి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై వచ్చే ప్రజలు నేరుగా తనను కలవాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

## తెలంగాణలో టిడిపి బలంగా ఉంది: ఏపీ ట్రైకర్ చైర్మన్

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని ఏపీ ట్రైకర్ చైర్మన్ బి.శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం ఇల్లందు పట్టణానికి వ్యక్తిగత పని మీద వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో ప్రజల వద్దకు పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు విశేష కృషి చేసినందుకు అవార్డును సైతం సాధించారని గుర్తు చేశారు. ఆయనను కలిసిన వారిలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ, చందావత్ రమేష్, అడ్వకేట్ బాలకృష్ణ, శ్యామ్ తివారి, నరసయ్య, బాబు తదితరులు ఉన్నారు.

## అటవీ ఉత్పత్తులను దళారులకు అమ్మద్దు

గుండాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త,:



అటవీ ఉత్పత్తులను దళారులకు అమ్మవద్దని జిసిసి దగ్గర్లోని డిఆర్ డిపోలో కూడా అమ్ముకునే సౌకర్యం కల్పించినట్లు జిసిసి మేనేజర్ నరసింహ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ఉత్పత్తులను మధ్య దళారులకు అమ్మి మోసపోకూడదని సూచించారు. గిరిజన సహకార సంస్థ ద్వారా కిలో ముష్టి గింజలు రూ.75/కుంకుళ్ళు రూ.40/ఇప్ప పూలు రూ.30/ఇప్ప పలుకు రూ.29/కరక్కాయ రూ.15/కానుగ కాయ రూ.10/కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున గ్రామాలలోని ఉత్పత్తుల సేకరణ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో అకౌంటెంట్ బూసెయ్య, జిసిసి సేల్స్ మెన్లు పూనెం లక్ష్మయ్య, గలిగ చెన్నయ్య, అంబటి శ్రీనివాస్, మోట్కం పగడయ్య, గుండాల ఆళ్లపల్లి రెండు మండలాల సేల్స్ మెన్లు పాల్గొన్నారు.

## ఘనంగా పరశురామ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 30,(ప్రభాతవార్త):**

బూర్గంపహాడ్ మండ లపరిధిలోని తాళ్ళగొమ్మూరు లోని సత్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం పరుశురాం పరివార్ హిందూ సంస్థ, విశ్వహిందూ మహాసంఘ్ భారత్ వారి ఆధ్వర్యంలో పరశురాముని జయంతిని పురస్కరించుకొని పరశురామ జయంతి ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ విష్ణుమూర్తి అవతారాల లోని ఆరవ అవతారం పరశు రాముని అవతారం అని, ఇప్పటికీ ఆయన చిరంజీవి గా దక్షిణ భారతదేశంలో ని మహేంద్ర గిరి శిఖరం వద్ద పరశురాముడు అనే గ్రామంలోని ఆలయంలో ఉన్నాడని, సూర్యోదయానికి ముందే హిమాలయలకు వెళ్ళి తపస్సు చేసుకొని, సూర్యాస్తమయం తర్వాత ఆలయం కు చేరుకుంటారని అక్కడి ప్రజలు నమ్ముతారని, అలాంటి పరశురాం పరివార్ హిందూ సంస్థ పేరుతో ఉన్న సంస్థ లో ధర్మ రక్షణ చెయ్యడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, కళ్యాణ్, హనుమంతు, బాలకృష్ణ, గోవర్ధన్, ప్రమీల, జయ, ఇందూ, లక్ష్మీ, అనిత, పరశురాం పరివార్ సభ్యులు పాల్గొన్నారు.



## మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం అంగన్వాడీలలో సమ్మె కరపత్రాలు పంచుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి.పద్మ మాట్లాడుతూ .. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా చేశారని, ప్రధానంగా ఈ దేశంలో స్కీం వర్కర్లైన ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్నం భోజనం కార్మికులు , అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం బీజేపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గత కొన్ని సంవత్సలుగా ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పీఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అనేక ఆందోళన పోరాటాలు చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడంలేదని సుప్రీం కోర్ట్ తీర్పును కూడా కేంద్రం బీజేపీ ప్రభుత్వం గౌరవించడం లేదని వాపోయారు. కాగు నివేదిక 13వ ఇండియన్ లేబర్ సిఫారసులు స్కీం వర్కర్లు అంగన్వాడి ఆశాల మధ్యాహ్న భోజనం ఇతర స్కీములన్నిటికీ చట్టబద్ధ సౌకర్యాలు ఇవ్వాలని చెప్పినప్పటికీ అమలు చేయలేదని, అమలు చేయకపోగా స్కీములను ప్రైవేటు పరం చేస్తుందని అన్నారు. స్కీముల రక్షణ స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని ప్రైవేటీకరణ విధానాలు మానుకోవాలని నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలు యధావిధిగా అమలు చేయాలని మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో స్కీం వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రమణ, పుష్ప, సరళ, లీలా, విజయ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## పిడిఎస్‌యూ, పివైఎల్ నూతన కమిటీల ఎన్నిక

**అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**



పిడిఎస్‌యూ, పివైఎల్ మండల నూతన కమిటీల ఎన్నిక మంగళవారం జరిగింది. మండల కేంద్రం అశ్వారావుపేట సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కార్యాలయంలో పిడిఎస్‌యూ, పివైఎల్ జనరల్ కౌన్సిల్ సమావేశాలు బాడిస లక్ష్మణరావు, కొమరం చిన్న లక్ష్మిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు గోకినేపల్లి ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకూ అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, స్త్రీలను సమాజంలో 2వ తరగతి పౌరులుగా చూడటం, మనుధర్మం పేరుతో సమాజంలో అసమానతలను పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తులో జోగుతున్నారని విష సంస్కృతికి లోనై సామాజిక స్పృహను కోల్పోతున్నారని అన్నారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకోగా పిడిఎస్‌యూ అధ్యక్షురాలిగా గోకినేపల్లి గంగ, ఉపాధ్యక్షురాలిగా కంగాల వీరమ్మ, కార్యదర్శిగా కంగాల భూలక్ష్మి, కోశాధికారిగా కొమరం చిన్నలక్ష్మి, సహాయ కార్యదర్శిగా పూసం శారదలను ఎన్నుకున్నారు. పివైఎల్ మండల అధ్యక్షుడిగా కారం మల్లేష్, కార్యదర్శిగా కుంజా అర్జున్, కోశాధికారిగా కంగల వెంకటేష్‌లను ఎన్నుకున్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

### సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం

### రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ములుగు పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి

**ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంతో పేదల భూ సమస్యలు పరిష్క రించబడి న్యాయం చేయబడుతుందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలు ఎదుర్కొన్న భూమి సమస్యలను పరిష్కరించేందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క) లతోపాటు



రాష్ట్రంలోని మంత్రులు సీనియర్ నాయకులు సమీక్షించి పేద ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. భూభారతి ఆర్ వో ఆర్ చట్టం రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయం తీసుకు న్నారని, ములుగు జిల్లాలో వెంకటా పూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం, రైతు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారని అన్నారు. రైతు అవగాహన సదస్సులో రైతుల నుండి అనూహ్య స్పందన వచ్చిందని అన్నారు. భూభారతి చట్టంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఇన్ని రోజులు పెండింగ్లో ఉన్న తమ భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని బుక్క సత్తిరెడ్డి

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**



మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ పేదవానికి సొంతింటి కలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పలు దఫాలుగా సర్వే నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ళ ఎంపికలో కూడా అనేక అవకతవకలు బయట పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో గ్రామాల్లో ప్రజలు బిల్డింగులు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించడం జరుగుతుందని ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ కేటాయింపులో అసలు ఇల్లు లేనివారికి మొదటి ప్రాధాన్యత, పూరిగుడిసెలో ఉన్నవారికి ద్వితీయ ప్రాధాన్యత, రేకుల షెడ్డు ఉన్నవారికి తృతీయ ప్రాధాన్యత కల్పించి గృహాలు కేటాయించవలసి ఉందన్నారు. కాని ప్రస్తుతం ప్రకటించిన లిస్టులో పేదవారి పేర్లు ఎక్కడా కనిపించడం లేదన్నారు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో ఘర్షణ వాతావరణం నెలకొంటుందని అన్నారు. ఈ పరిణామాలను సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు మేల్కొని అర్హులైన, పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని లేకుంటే ఆందోళనలు చేపడతామని అన్నారు.

## గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలి

### ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** వెంకటాపురం మండలంలో 1/70 చట్ట విరుద్ధంగా చేసిన గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలని ఏఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు డిమాండ్ చేసారు.వెంకటాపురం (నూగూరు) మండల తహసీల్దార్ లక్ష్మి రాజయ్య కు ములుగు జిల్లా ఆదివాసీ సంక్షేమపరిషత్ జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అంద చేసారు.ఈ సందర్భంగా తాటి నాగరాజు మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా నిలుపు దల చేయాలన్నారు.భూ భారతి కూడా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు భూమిపై హక్కు పట్టాలు కల్పించకుండా ఆదివాసులకు మాత్రమే సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని మెమో రం దం ఇవ్వటం జరిగిందని తెలిపారు. సంఘం పేరుతో గిరిజనేతరులకు కొంత మంది కోవర్టు లుగా పనిచేస్తున్నారన్నారు. వారందరి అసలు రూపం ప్రజల ముందు ఉంచే రోజులు దగ్గరలో ఉన్నాయని ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి అనేది 1/70 చట్టానికి విరుద్ధంగా చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులకు ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చారన్నారు.ఆ అక్రమ పట్టాలు రద్దు చేయాలన్నారు. ఆదివాసులకు మాత్రమే భూ భారతిని అమలు చేసి సాగులో ఉన్న ఆదివాసుల అందరికీ పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా

## అజాగ్రత్తగా వాహనం నడిపి వ్యక్తిని గుద్ది చంపిన ముద్దాయికి జైలుశిక్ష

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

అజాగ్రత్తగా, అతివేగంగా మోటారు వెహికల్‌ను నడిపి ఒక వ్యక్తిని గుద్ది చంపిన ముద్దాయికి భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ 16 నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు. కేసు వివరాలలోకి వెళ్లగా ... దుమ్ముగూడెం మండలం నల్లబెల్లి గ్రామానికి యలగందుల భవాని అక్టోబర్ 31,2014న సాయంత్రం సమయంలో తన భర్త పని మీద చర్లపల్లి నుంచి వెళ్ళి వస్తుండగా మహేష్ అనే వ్యక్తి అతివేగంగా ద్విచక్రవాహనంపై వచ్చి గుద్దాడు. ఈ ఘటనను దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో కోట నందచారి సీటుపైలెగా సీసీ నెంబర్ 1580/2014గా కేసు వేయగా తుది తీర్పును మంగళవారం న్యాయమూర్తి వెలువరించారు. ఈ ఘటనకు కారణమైన వరక మహేష్‌కు 16 నెలలు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు.

# రాష్ట్ర జూనియర్ కబడ్డీ జట్టుకు ఎంపికైన న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థి

**వైరా,ఏప్రిల్29,ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల28న జరిగిన తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాలుర జట్టుకు జరిగిన ఎంపికలో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థి ఎక్కిరాల వేణుఅభినయ్ ఎంపికకావడం పట్ల కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ వేణుఅభినయ్‌ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరపున కర్ణాటక రాష్ట్రంలోని నాగపూర్‌లో అమోచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో కూడా చక్కని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి జట్టుకు ఎంపికకావాలని, అదేవిధంగి క్రీడలు అనేవి శారీరక ధృడత్వంతో పాటుగా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, మా కళాశాలలో విద్యతో



పాటుగా క్రీడలకు కూడా సమప్రాధాన్యతను కల్పిస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్, వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రెండు కుట్టుమిషన్‌లు వితరణ

**వైరా,ఏప్రిల్29,ప్రభాతవార్త:**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వరనయంలో డిజెఎస్ లయన్ లగడపాటి ప్రభాకర్‌రావు పుట్టినరోజు సందర్భంగా వైరాకి చెందిన వేముల వెంకటలక్ష్మి, పతంగి మౌనికకు కుట్టుమిషన్‌లు అందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ కుట్టుమిషన్‌లు అందించడం ద్వారా మహిళలకు జీవనోపాధి కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి వుంద్రు వరలక్ష్మి, గంవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, మర్రికంటి రాంగోపాల్, చింతోజు నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీను, మచ్చా రామారావు,



ఏపూరి రాజారావు, కె.గోపి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుల కుంపటిని తలపిస్తున్న ఎండలు

## - జనసంచారం లేక నిర్మానుష్యంగా మారిన రహదారులు

**కారేపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**



వేసవి తీవ్రత పెరిగి భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. ఈ ఏడాది ఎండల తీవ్రత అధికంగా ఉంటాయని వాతావరణ అధ్యాయనాలే ముందుగా తెలపడంతో అధికారుల అప్రమత్తమయ్యారు. భూమిపై ప్రతి జీవి బ్రతకడానికి ప్రాథమిక అవసరం నీరే. నీటి ఎద్దడీ సమస్య గ్రామాలలో, తాగునిటీ సమస్య తీవ్రతరం అవుతుంది. వేసవిలో ఉష్ణోగ్రత అధికమవడంతో ప్రజలకు నీరందించే బావులు, చెరువులు, బోర్లలో నీరు అడుగంటి నీటి సరఫరా స్తంభించిపోతుంది. వివరాల్లోకిసింగరేణి మండలంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి ఎండ వేడిమి భరించలేక ఉక్కపోతతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో ఏం చేయాలో తోచక ప్రజలు బిక్కుబిక్కుమంటూ



బయటకు వెళ్లలేక ఇళ్లలోనే గడుపుతున్నారు గత రెండు రోజులుగా మండలంలో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిప్పుల కుంపటిని తలపించేలా ఎండకాస్తున్నందున, ప్రజలు బయటకు రాకపోవడంతో కారేపల్లి మండల కేంద్రంతో పాటు, ప్రధాన రహదారులు, గ్రామాల్లోని వీధులు సైతం జన సంచారం, వాహన సంచారం లేక నిర్మానుష్యంగా మారిపోయాయి. ఏప్రిల్ నెల చివరి వారం గ్రీష్మ తాపం ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత ఎలా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండ వేడిని తట్టుకోవడానికి ప్రజలు బయటకు వెళ్లకుండా ఇళ్లలోనే ఉంటూ ఫ్యాన్ లను, కూలర్లను ఆశ్రయిస్తున్నారు. దాహం తీర్చుకునేందుకుగాను కొబ్బరి బోండాలను, పుచ్చకాయలను, శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఉష్ణోగ్రతలు ఇంకా ఎప్పుడు తగ్గుతాయో అని, వాతావరణం ఎప్పుడు చల్లబడి తమ వ్యవసాయ పనులు ప్రారంభించాలి అని రైతులు వాపోతున్నారు. ఏదైనా ఒక వర్షం కురిసి వాతావరణం చల్లబడితే తమ ప్రాణాలకు హాయిగా ఉంటుందని మండల ప్రజలు అంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయం

## - ఇందిరమ్మ కమిటీల జోక్యంతో పేదలకు మొండి చెయ్యి

## - అందోళన చేసిన పేదలు

**కారేపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అన్యాయంపై పేదల అందోళనకు దిగిన ఘటన మంగళవారం కారేపల్లి మండల ఉసిరికాయలపల్లిలో జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికకు గతం గ్రామసభ పెట్టిన ఎంపిక చేసిన వారికి రాకుండా అనర్హులకు ఇండ్లు మంజూరు కావటంతో పేదలు అగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బాధితులు ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట అందోళనకు దిగారు. ఈసందర్బంగా మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి మల్లయ్యలు మాట్లాడుతూ గ్రామసభలో ఏకగ్రీవంగా 40 మంది నిరుపేదలను ఎంపిక చేసి అధఇకారులు ఇవ్వటం జరిగిందన్నారు. ఆ జాబితాను పక్కన పెట్టి కాంగ్రెస్ కార్యకర్తల కమిటీ అయిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేదలు,



ఇండ్లు లేనివారిని పక్కన పెట్టి, తమ కార్యకర్తలు, గ్రామంలో లేని పలుకుబడి కల్గినవారి ఇండ్లు మంజూరు చేశారని దుయ్యబట్టారు. నిజమైన పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదని అధికారులు వెంటనే రీ సర్వే చేసి అర్హులకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యదర్శి నిరంజన్ కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ లాకావత్ చంద్రశేఖర్, బీ.బాలు, దాసరి సైదులు, ఎం.బాలుచౌహన్, లలితమ్మ, రవికుమార్, వాంకుడోత్ చిన్నా, రాములు వినోజ్ కుమార్, జీ.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# నేడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

## - తహసిల్దార్ సిహెచ్ సుధాకర్

**కామేపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ మంగళవారం తెలిపారు.ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం,నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.సదస్సులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,సంబం ధిత జిల్లా ఉన్నతాధికారులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపా రు.మండల పరిధిలోని రైతు లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు విరివిగా పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. సదస్సు నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు తాసిల్దార్ సుధాకర్ వెల్లడించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తాసిల్దార్ ఎస్ డి రఫీ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సక్రు నాయక్, విజయ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీని సందర్శించిన డీసీసీబీ సీఈవో

## - బ్యాంకు విస్తరణకు అవసరాలకు స్థల పరిశీలన

**కారేపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

కారేపల్లి సహకార సంఘాన్ని ఖమ్మం డీసీసీబీ సీఈవో వెంకట అదిత్య మంగళవారం సందర్శించారు. సొసైటీ పరిసరాలు, ఎరువుల గోడౌన్‌ను పరిశీలించారు. డీసీసీబీ బ్యాంకు విస్తరణలో భాగంగా అవసరమైన భవననిర్మాణానికి కావల్సిన స్థలాలను ఆయన పరిశీలించారు. సొసైటీ కి చెందిన స్థలంలో బ్యాంకు నిర్వాహణకు కావల్సిన భవన నిర్మాణం చేయటంపై సాధ్యసాధ్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం సొసైటీ కార్యాలయం, డీసీసీబీ బ్రాంచిలో సమీక్షనిర్వహించారు. సొసైటీ అందిస్తున్న సేవలు, రుణాలు, ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సొసైటీ ద్వారా దీర్ఘకాలిక రుణాలను అందించాలని కార్యదర్శిని ఆదేశించారు. కారేపల్లి సొసైటీ ఫార్మర్ ప్రోడ్యూసర్ ఆర్గనైజేషన్ గా ఎంపికైందని ఎఫ్‌పీవో గా రైతులకు అవసరమైన ఉత్పత్తి, సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సొసైటీలో నగదు రహిత లావాదేవీల నిర్వాహణపై యూపీఏ కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. సీఈవో వెంట డీజీఎం వేణుగోపాల్, ఏజీఎం ప్రవీణ్‌కుమార్, కారేపల్లి బ్రాంచి మేనేజర్ బాల రవికుమార్, సూపర్‌వైజర్ కొంగర వేణు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు తదితరులు ఉన్నారు.



# ఉపాధి హామీ పథకము పని దినాలు తగ్గింపుపై పార్లమెంట్లో మాట్లాడండి

## - ఎంపీ రఘురామిరెడ్డికి వినతి పత్రం ఇచ్చిన... దండు

సత్తుపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త :



జాతీయ ఉపాధి హామీ పథకంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన 12 కోట్ల పది దినాలకు బదులు కేవలం 6.5 కోట్ల పని దినాలు ఇచ్చి కూలీల కు పనులు లేకుండా చేసే కుట్రకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వ విధానంపై పార్లమెంట్లో మాట్లాడి ఉపాధి కూలీలకు పనులు కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంఈ వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సత్తుపల్లిలో జరిగే కార్యక్రమం కి వచ్చిన ఖమ్మం ఎంపీ ఆర్ రఘురామిరెడ్డికి దండు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కూలీలు ఎప్పుడు అడిగితే అప్పుడు పని కల్పించాల్సి ఉండగా అట్టి విధానాన్ని తీసేసి కేవలం తెలంగాణ రాష్ట్రంలో 6.5 కోట్ల కొన్ని దినాలు ఇచ్చి వీటితోనే పనిచేపించాలని కేంద్ర ప్రభుత్వం జీవోలు జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన దుయ్యబట్టారు. ప్రతి సంవత్సరం 12 కోట్లు పైగా కూలీలు పని చేస్తుంటే ఈ సంవత్సరం కేవలం 6 కోట్ల మందికి సగానికి సగం తగ్గించి కూలీలను ఇబ్బంది పెట్టే క్రమంలో పని దినాలు కేటాయించడం జరిగిందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యూపీఏ ప్రభుత్వం కమ్యూనిస్టుల సహకారంతో వలసలు నివారించడానికి తీసుకొచ్చిన చట్టాన్ని మోడీ బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసి కూలీల పొట్ట కొట్టి డబ్బులను కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తుందని చట్టం ప్రారంభంలో 1,50,000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించిన ప్రభుత్వం గత సంవత్సరం కేవలం 80000 కోట్లు కేటాయించిందని ఈ సంవత్సరం కూడా బడ్జెట్లో 80 వేల కోట్లు కేటాయించిందని దీని వలన కూలీలకు పనులు లేక పస్తులతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఎంపీ రఘురామిరెడ్డికి వివరించారు. ఈ విషయమై పార్లమెంట్లో చర్చించి కూలీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఎంపీకి విజ్ఞప్తి చేశారు.

# నేడు సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష,ధర్నా...

## - సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ

సత్తుపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త :




సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, వైద్య సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగు నిరసన దీక్ష ధర్నా ను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) అనుబంధం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (పీ ఎస్ సి డబ్ల్యూ యు) సింగరేణి కాంట్రాక్ట్ కార్మికల సంఘం (ఎస్ ఎస్ సి కె ఎస్) ఆధ్వర్యంలో కిష్టారం ఓసి, సమంత క్యాంప్ లో మంగళవారం ప్రచారం నిర్వహించి గ్రూప్ మీటింగ్ లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్ సీనియర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అమర్లపూడి శరత్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి .మధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏకైక పెద్ద పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను నిరంతరం దోపిడీ చేస్తున్నారని, కార్మిక చట్టాలను సింగరేణిలో అమలు కానీయటం లేదని, కోల్ ఇండియా ఒప్పందం రావలసిన హై పవర్ కమిటీ వేతనాలను సైతం అమలు చేయట్లేదని వారు అన్నారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ లాభాలు సంపాదిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా మారాయని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఒక్క పైసా కూడా పెరగలేదని ఈ క్రమంలో సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యమై కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష మరియు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని దీనికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రవి, వెంకటేష్, కట్ల ప్రసాదు, గిగా సురేష్, ప్రకాష్, నాగేష్, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం

## - సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

కల్లూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:






భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కల్లూరు మేజర్ గ్రామంలోని డిఎన్ పి ఫంక్షన్ హాల్ లో మంగళవారం భూభారతిపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మట్టా రాగమయి ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. పెండింగ్లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చున్నారు. జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90 శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో, కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చున్నారు. భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు ఆర్డీవో, కల్లూరు తహశీల్ధార్, ఎంపిడివో ,కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## విద్యార్థినినీ సన్మానించిన వాసవి క్లబ్

సత్తుపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త :




సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన గోళ్ళ కళాధర్ కుమార్తె జ్యోతి అమూల్య ఇటీవల వెల్లడించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను సత్తుపల్లి వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు మల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఖమ్మం ఎస్సార్ కళాశాలలో జ్యోతి అమూల్య ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివి వార్షిక పరీక్ష ఫలితాల్లో 993/1000 అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ జ్యోతి అమూల్యను వాసవి క్లబ్ ఘనంగా శాలువాలతో సన్మానించి గుర్తింపుగా మెమొంటోను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులుసరబు శివనాథ్ ప్రభు, సెక్రటరీ గోళ్ళ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అడపా రవికుమార్, రాచమల్ల రాము, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## గంగారంలో రాజ్యాంగ పరిరక్షణపై పాదయాత్ర...

సత్తుపల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త :




జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పిలుపుమేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల ఆదేశాల మేరకు వ్యాపారవేత్త, మండ కాంగ్రెస్ యువ నాయకులు, దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు ) సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం గంగారంలో పాదయాత్ర నిర్వహించారు. గంగారం గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ జై బాబు జై భీమ్ జై సం విధాన్ పైమండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు ఆధ్వర్యంలో మధుబాబు టీం సభ్యులు ,కోలగట్ల చెన్నారావు , కరాటే రమేష్, కావేటి అప్పారావు ల ఆధ్వర్యంలో జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో గ్రామం ప్రధాన రహదారిలో పాదయాత్ర చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు ,బి. నారాయణ, యామాల ముత్యాలరావు, కోటమర్తి జవహర్లాల్, వనపర్తి మోహన్రావు, నడ్డి రాంబాబు, జల్లిపల్లి వాసు , సుభాని ,కాలసాని నాగేశ్వరరావు, చిన్ని వెంకటేశ్వరరావు ,బత్తుల కోటయ్య, దండు గల యేసు, బండారు శ్రీను, బండారు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత

## - మధ్య దళారుల మాట వినవద్దు

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:





ఏదులాపురం మున్సిపాలిటీ పెద్ద తండా పరిధిలోగల ఇందిరమ్మ కాలనీలో సర్వేనెంబర్ 142లో గల ప్రభుత్వ భూమిలో వి.సతీష్, మేకల ఉదయ్ కుమార్‌లు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేయుచుండగా విషయం తెలిసిన అధికారులు ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలను చేపట్టవద్దని హెచ్చరించినప్పటికీ నిర్మాణాలను నిలుపుదల చేయకుండా నిర్మాణం కొనసాగించడంతో మంగళవారం ఖమ్మం రూరల్ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి నిర్మాణాలను తొలగించడం జరిగింది. ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు నిర్మించిన తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన శేషభూషణం ఇక లేరు

తల్లాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త




ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన రిటైర్డ్ ఎంఈఓ, మండల పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాజోజు శేషభూషణం (75) మంగళవారం ఉదయం మృతిచెందారు. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉపాధ్యాయుడిగా అదే పాఠశాలలో పనిచేసిన శేషభూషణం ఎంతో మందికి తాను నేర్చుకున్న ప్రతిభా పాటవాలను బోధించి తల్లాడ, ఏన్కూరు జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను ప్రయోజకులను చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొంత మంది ఉపాధ్యాయుల వల్ల విద్యకు చెదలు పట్టి పాఠశాలలకు మూత పడుతుండగా శేషభూషణం నాలుగు దశాబ్దాల క్రితమే పిల్లలతో మమేకమై విహార యాత్రలకు తీసుకువెళ్ళేవారు. ఆ రోజుల్లో కొందరి ఆర్థిక పరిస్థితి వల్ల విహార యాత్రలకు రాలేని పరిస్థితి ఉండగా గృహాలకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడే వారు. అలాగే శేషభూషణం జిల్లా పరిషత్ పాఠశాలకు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ వేమిశెట్టి ఉపేందర్‌రావు సహకారంతో ఆరు నుండి పది వరకు చదువుతున్న మెరిట్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహకారం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా తల్లాడ ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో రిటైర్డ్ పెన్షనర్ల సమస్యలపై చర్చించడం, ఉద్యోగులను సన్మానించడం కోసం రిటైర్డ్ ఉద్యోగులు తలెత్తుకునేలా ఉండాలనే కృతనిశ్చయంతో ఓ శాశ్వత భవనాన్ని నిర్మించడంలో శేషభూషణం చూపిన చొరవ అభినందనీయం. శేషభూషణంకు భార్య, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా, వైరా మాజీ ఎంపిపి బొంతు సమత, ఏఐకెఎస్ జిల్లా నాయకులు బొంతు రాంబాబుతో పాటు శేషభూషణం శిష్యులు వందల సంఖ్యలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శేషభూషణం మరణ వార్తను సహచర ఉపాధ్యాయులు జీర్ణించుకోలేకపోతున్నారు.

# భూ భారతి సదస్సును విజయవంతం చేయండి

## - మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

కామేపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:





కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రా ష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తార ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మంగళ వారం తెలిపారు. భూ సమస్య ల పరిష్కారానికై "భూ భారతి" అవగాహన సదస్సు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ముజా మిల్ ఖాన్, భూ భారతి రూపక ర్త సునీల్ , అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో కూడా పాల్గొంటారని తెలిపారు. మండల కాంగ్రెస్ నా యకులు, గ్రామ శాఖల అధ్య క్షులు, అనుబంధ సంఘాల నా యకులు, పార్టీ ప్రజాప్రతినిధు లు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకు లు, మహిళా నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గింజల నరసిం హారెడ్డి కోరారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

తల్లాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సత్తుపల్లి ఏరియా వెటర్నరీ వైద్యులు డాక్టర్ ప్రదీప్‌కుమార్, డాక్టర్ ఎండి. అనాస్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పశువుల పోషణపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, వేసవిలో గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 689 గేదెలు, 26 ఆవులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, బి. చొక్కారావు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# మండల రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు లింగస్వామికి పితృవియోగం

## -సంతాపం తెలిపిన మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య

నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్తః



నేలకొండపల్లి మండల రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి పితృవియోగంకు గురైనారు. తెల్లగొర్ల లింగస్వామి తండ్రిగారైన తెల్లగొర్ల అర్జున్ (80) మంగళవారం అనారోగ్యంతో చెరువుమాధారం లోని స్వగృహం నందు మృతి చెందారు. మృతుడు తెల్లగొర్ల అర్జున్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ య్ మృతుడు తెల్లగొర్ల అర్జున్ మృతదేహంను సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, పాండురంగప్రసాదు, షేక్.మస్తాన్, ప్రసాదు, రామారావు, యల్లయ్య, లింగస్వామి, వీరబాబు, బద్రి, అనీల్ పాల్గొని మృతుడు తెల్లగొర్ల అర్జున్ భౌతికాయంకు ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, మృతుడు అర్జున్ మృతదేహం వద్ద నివాళులు అర్పించిన వారిలో వివిద రాజకీయ పార్టీల నాయకులు, రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు




# సమాన పనికి సమాన వేతనం చట్టం అమలు చేయాలి

## -టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ డిమాండ్

నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్తః




సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని ప్రభుత్వం అమలు చేయాలని టియుసిఐ జిల్లా సహయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ డిమాండ్ చేసారు. మే ఒకటవ తేదీన జరుగనున్న 139వ ప్రపంచ మేడే దినోత్సవం వేడుకలను పురస్కరించుకు మంగళవారం నేలకొండపల్లి నందు మేడే వాల్‌పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ మేడే వేడుకలను వాడవాడల ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్మికవర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్, బిజేపి సర్కార్ 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా కార్మికవర్గం మేడే వేడుకలను జరపాలని ఆయన చెప్పారు. కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దు చేస్తూ పని గంటలను కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పన్నెండు గంటలుగా మార్చేందుకు లేబర్‌కోడ్‌లను ముందుకు తెచ్చిందని ఆయన విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారిక కనీసం పనిభద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని, అయినప్పటికి నిత్యం వారు ప్రజలకు అందుబాటులో ఉంటూ దుర్బర జీవితం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌ల అమలు వల్ల కార్మికల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారబోతున్నందున కార్మికవర్గం పోరాడాలని ఆయన చెప్పారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ స్కీమ్ వర్కర్‌లను క్రమబద్ధీకరించాలని, సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ పాలేరు ఏరియా కమిటి నాయకులు పెద్దపాక వెంకన్న, పి.సాలయ్య, యూనియన్ మండల కార్యదర్శి పెరుమాళ్ళ పిచ్చయ్య, నాగేశ్వరరావు, వెంకటేష్, అంజి, రవి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో బిజేపి పటిష్టత కోసం కార్యకర్తలు కృషి చేయాలి

తల్లాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలో బిజేపి పటిష్ఠత కోసం కార్యకర్తలు కృషిచేయాలని బిజేపి జిల్లా నాయకులు ఈవి రమేష్ కోరారు. మంగళవారం జివిఆర్ గార్డెన్‌లో సంఘటన సంరచన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ పార్టీపరంగా చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి అధ్యక్షుడు చల్లా నాగులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదె కృష్ణారావు, వజ్రాల వేమారెడ్డి, తేజావత్ బాలాజీ నాయక్ పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వ పాలన

### జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం పథకం అమలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ పనులకు ఆయన శంకుస్థాపనలు చేసారు. నాచేపల్లి గ్రామంలో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు ప్లాన్ నిధులు 40 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుండి కిష్టారం హై లెవెల్ బ్రిడ్జి వరకు 35 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూ, పేదవాడి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మన మధ్యలో ఉన్నాయని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేశామని ఆయన అన్నారు. రాబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. వరదల వల్ల ఇబ్బందులు పడకుండా 40 లక్షల రూపాయలతో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు సిసి రోడ్డు నిర్మించుకుంటున్నామని, రాబోయే 45 రోజుల గడువు లోగా ఈ పనిని పూర్తి చేసుకుంటామని ఆయన చెప్పరు. వరదలకు దెబ్బతిన్న రోడ్డులో పూర్తి స్థాయిలో పనులు చేశామని, గ్రామాలలో అవసరమైన చోట్ల నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని, పెండింగ్ ఉన్న చిన్న రోడ్డు పనులు కూడా భవిష్యత్తులో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఈఈ యుగంధర్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటివెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఎంపిడివో ఎం. యర్రయ్య, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు, మండల ఏవో ఎం. రాధ, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, బొద్దు బొందయ్య, కొడాలి గోవిందరావు, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కామ్ ఏడుకొండలు, మైసా శంకర్, చేరువు స్వర్ణ, కడియాల శ్రీనివాసరావు, ఆనంతు కాశయ్య, దోసపాటి చంద్రశేఖర్, వల్లాల రాధాకృష్ణ, గుండా బ్రహ్మం, రాయపూడి నారాయణరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, చిట్టెంశెట్టి వెంకటేష్, మీసా నాగేశ్వరరావు, జంగం లక్ష్మీనారాయణ, కడియాల నరేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిట్టపల్లిలో విషాదం

### గ్యాస్ లీకై మంటలు

### ఇద్దరు మృతి, మరో నలుగురికి గాయాలు

### సరదాగా గడపటం కోసం వచ్చి గాయాల పాలు

**తల్లాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించిన సంఘటనలో ఇద్దరు మృతిచెందగా మరో నలుగురు కొన ఊపిరితో చికిత్స పొందుతున్న సంఘటనతో మిట్టపల్లిలో విషాదం నెలకొంది. రాత్రి 7.30లకు సంఘటన జరిగిన గ్రామంలో మంగళవారం ఉదయం వరకు తెలియకపోవడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా 108 వస్తేనే గుమ్మిగూడే పరిస్థితి ఉండగా నలుగురు పిల్లలు, ముగ్గురు పెద్దలకు తీవ్ర గాయాలైతే వారి ఆర్తనాదాలు గ్రామంలోని చుట్టుపక్కల ఇళ్ళకు కూడా తెలియకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటన జరిగినప్పుడు వినోద్‌కుమార్ భార్య కిరాణ కొట్టుకు వెళ్ళడంతో ఆమె ప్రాణాలతో బయటపడినట్లైంది. ఒక్కసారి గ్యాస్ లీక్ సంఘటనతో మిట్టపల్లి సంఘటన పలువురిని కలిచివేసింది.

**కన్నీరు పెట్టుకున్న ప్రధానోపాధ్యాయుడు...**

వినోద్‌కుమార్‌కు ఇద్దరు కవల పిల్లలు కాగా. ఇద్దరు మిట్టపల్లి ప్రాథమిక పాఠశాలలోనే 1వ తరగతి చదువుతున్నారు. వినోద్‌కుమార్ పేదరికంలో ఉండగా పిల్లలు అప్పుడప్పుడు పాఠశాలలకు డుమ్మా కొడుతుండగా హెచ్‌ఎం రాయల నరసింహారావు తన వాహనంలో పిల్లలను ఎక్కించుకుని పాఠశాలకు తీసుకువెళ్ళే పరిస్థితి ఉండగా సోమవారం రాత్రి జరిగిన సంఘటనతో పిల్లలు ఆసుపత్రిలో విగతజీవులుగా పడి ఉండగా జిల్లా పిఆర్‌టియూ అధ్యక్షుడు యనమద్ది వెంకటేశ్వర్లుతో కలిసి వెళ్ళి కన్నీటి పర్యంతమయ్యారు. మొన్నటి వరకు అక్షరాలు నేర్పిన తాను పిల్లల్ని ఈ విధంగా చూడాల్సి రావడం తనను బాధిస్తుందని ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా తాను పిల్లలను చూడాల్సి వచ్చిందని, పిల్లలు వేసవి సెలవుల్లో జాగ్రత్తలు పాటించాలని జిల్లా పిఆర్‌టియూ అధ్యక్షుడు యనమద్ది వెంకటేశ్వర్లు కోరారు. తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# నా నియోజకవర్గంలో మీ పెత్తనాలేంటి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎవరినడిగి ఈ ప్రోగ్రాం పెట్టారు ? నా మనోభావాలు దెబ్బతింటున్నాయి మీరు నాకు టూర్‌ప్రోగ్రాం ఎందుకు చెప్పట్లేదు ? అయినా ఎప్పటినుంచో రన్నింగ్‌లో ఉన్న వాటికి ఇప్పుడు ఓపెనింగులేంటి ? ఆర్‌అండ్‌బి అధికారుల నియంతృత్వాన్ని ఎన్నిరోజులు సహించాలి ? నేను గిరిజన ఎంఎల్‌ఎని కాబట్టి చెప్పడంలేదా ?" అంటూ ఆదినారాయణ తీవ్ర స్వరంతో మంత్రి తుమ్మలతోటు, అధికార గణాన్ని నిలబెట్టేశారు. తాను కొబ్బరికాయ కొట్టనంటే కొట్టనని తిరస్కరించారు. ఈ రహదారి నిర్మాణానికి తాను ఎన్నిసార్లు తిరిగి మంజూరు తెచ్చానో మీకు తెలుసా అంటూ మంత్రి సమక్షంలోనే కడిగిపారేశారు. ప్రజలకోసం తాను అష్టకష్టాలు పడుతూ అహోరాత్రులూ శ్రమిస్తుంటే ఈ విధంగా నా నియోజకవర్గంలో పనికిమాలిన రాజకీయాలకు అధికారులు తెరతీస్తుంటే చూస్తూ ఉండటానికి నేనేమీ అమాయకుణ్ణికాదని హెచ్చరించారు. ఎప్పుడో పూర్తయిన దానికి అసలు ఇప్పుడు ఓపెనింగ్ ఏమిటని ప్రశ్నించారు. తాను ఇక్కడికి వస్తే శిలాఫలకమెక్కడో కూడా కనిపించలేదని, ఆర్‌అండ్‌బి కి తానంటే ఇంత చులకన భావమా అని తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. కొబ్బరి కాయ కొట్టమని, ఎంఎల్‌ఎని పిలవాల్సిందనీ మంత్రి తుమ్మల సముదాయించే ప్రయత్నం చేసినా "ఆది" శాంతించలేదు. పైగా రెచ్చిపోయారు. సారీ..మీరంటే గౌరవమేనంటూ కొబ్బరి కాయ మాత్రం కొట్టనని తెగేసి చెప్పేశారు. దీంతో అక్కడి వాతావరణమంతా ఒక్కసారిగా గంభీరంగా తయారైంది. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఎప్పుడొస్తాయా అని ఆశగా ఆత్రంగా ఎదురు చూస్తున్న ప్రతిపక్షం స్వీట్లు పంచుకున్నది.

**తిరుగుబాటు రెండోసారి**



ఎంఎల్‌ఎ జారె ఆదినారాయణ తిరుగుబాటు ఇది మొదటిసారి కాదు. ఇంతకుముందు కూడా పనికిమాలిన రాజకీయాలపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈఏడాది ఫిబ్రవరి చివరి వారంలో అశ్వారావుపేట ఆర్‌అండ్‌బి విస్తరణ పనుల్లోనూ మరో అధికార కేంద్రం "కాళ్ళూ-వేళ్ళూ" పెట్టడంతో ఆనాడే ఆర్‌అండ్‌బిని హెచ్చరించారు. "ఇక్కడ నేనే సుప్రీం" అనే శ్రీర్షికతో ఎంఎల్‌ఎ వార్తని ప్రభాతవార్త వెల్లడించడం జరిగింది. తన అనుమతులు లేకుండా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఓ కీలక కేంద్రం సెంట్రల్ లైటింగ్ ప్రోగ్రస్ పై రివ్యూలంటూ ఓవరాక్షన్ చేస్తే ఫలితం తీవ్రంగా ఉంటుందని కూడా మందలించారు. అవసరమైతే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళతాననీ ఆరోజు వెల్లడించారు. అయినా ఈ అర్‌అండ్‌బికి ఎంఎల్‌ఎ అంటే అసలు లెక్కేలేదు. పైగా గిరిజన శాసనసభ్యులు. గోదావరి ఇసుకకి బదులు వాగుల్లోని ఇసుకని వాడేసి నిర్మాణాలు సాగిస్తున్నా రెండు కళ్ళూ మూసుకుని కొంగజపం చేస్తున్న దానిపైనా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పూసుగుంట గిరిజనులకు సకల మౌలిక సదుపాయాలు అందాల్సిందే. అందుకనే ప్రభుత్వ నిధులు మంజూరు వచ్చాయి. వాటితో నాణ్యమైన పనులు చేయాలి. అంతే గానీ అడ్డమైన ఇసుకతో పనికానిచ్చే చ్ఛయడానికి "ఈడబ్బు మంత్రులు లేదా ఎంఎల్‌ఎ ల ఛారిటీ" ది కాదు.

**మంత్రి టూర్‌ప్రోగ్రాంలో అసత్యాలు ?**

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూసుకుంట రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమ అధికారిక షెడ్యూల్ కూడా చాలా బాధ్యతారాహిత్యంగా ఉన్నది. ఎందుకంటే బి.రంజిత్‌కుమార్-వర్సనల్ అసిస్టెంట్ (వ్యవసాయశాఖ) పేరుతో విడుదలైన టూర్ ప్రోగ్రాంలో అయన ఏమన్నారంటే., 3/350 కిలోమీటర్., అలానే 3/950కిలోమీటర్., 12/350 కిలోమీటర్(కట్కూరు) ప్రాంతంలో "హైలెవెల్ బ్రిడ్జిలను మంత్రి ప్రారంభిస్తారని" చాలా స్పష్టంగా పొందుపరిచారు. ఐతే ఇక్కడే మెలిక ఉంది. ఈ దారి అనుమతుల విషయంలో డిఎల్‌సి (భద్రాద్రి కలెక్టర్ లేఖ నెంబర్: ఆర్‌సి నెంబర్: ఎ6/ఆర్‌ఓఎఫ్‌ఆర్/ఊటిడిఎ/329/2024తేది:15.02.2024) లో ఎం చెప్పింది ? ఇందులో జిల్లా అటవీఅధికారి వారు వారి లేఖనెంబర్: ఆర్‌సినెంబర్: 110/2019/తేది:13.02.2024 ప్రకారం..ఏదైతే ఆర్‌ఓఆఫ్‌ఆర్ చట్టంలోని సెక్షన్3(2) "హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణాన్ని అనుమతించదో" అనే పదాన్ని స్పష్టంగా వాడారు. దీనికి సమాధానంగా అదే తీర్మానంలో ఆర్‌అండ్‌బి అధికారులు సమాధానమిస్తూ.,"ఇది హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి కానేకాదు" అనేశారు.

అంటే పూసుగుంట దారిలో "హెచ్‌ఎల్‌బి" లకు అటవీశాఖ అనుమతి లేదనే కదా. మరి అలాంటప్పుడు తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ తన అధికారిక మంత్రి టూర్ ప్రోగ్రాంలో మళ్ళీ హైలెవెల్ బ్రిడ్జిలంటూ ఎలా మాట్లాడుతుందో అంతుపట్టడంలేదు. ఇందులో ఇంతకీ కొసమెరుపేమంటే చివరికి ఎంఎల్‌ఎ ని బతిమాలుకుని అయనతోనే కార్యక్రమాన్ని "మమ" అనిపించారు. ఎట్టకేలకు కొబ్బరికాయ పగిలింది